వెళ్లాయి! నిన్నగాక మొన్న పాటపాడుతూ వున్న వెంకమ్మ కూడా గతించింది. ఇంక ఆయింటికి మిగిలినవారల్లా పేరావధానులుగారూ! ఆయన పెద్దకూతురు శాంతమ్మా్మను. ఆయనతమ్ముడు శాంభొట్లూ, ఆతడిభార్యానూ! ఇంతే! వీరే. పచ్చగా కలకలలాడుతూవుండే యిల్లు పాడువారిపోయింది. ఇంతత్వరలో ఆయిల్లు ఆవిధంగా కూలిపోతుందని యెవ్వరూ అనుకోలేదు. ఏం బ్రతుకు ఏం లోకం ఎంతకావాలి, బాగా జరిగినంతసేపే కాని లేకపోతే ఏముంది, అని పేరావధానులు గారి అవస్థకు నలుగురూ చాలా విచారించారు. ఎంతలో ఆయనబ్రతుకు తెల్లారిపోయిందనేవారేకాదా! ఇది పరిశయంకాదూ ఆయనకు! కొంపకూలిపోయె, కొడుకులూ రాలిపోయె. ఇంకేముంది ఆగూటికి ఆయనా శాంతమ్మా మిగిలారు. దేవుడు తిన్నగాచూడాలికాని ఉత్తరక్షణాం మందికాదన్నారంతాను.

ఈవుపద్రవంతో పేరావధానులుగారు క్రుంగిపోయారు. ఇంత ఇంట్లో వీరమ్మదే రాజ్యం! తల్లిని తలచుకొని శాంతమ్మ కంటికి కడివెడు నీళ్లు యేడవని రోజు లేదు. ఇంతవరకు పిల్లకు పెళ్లిఅయినా కాలేదు. పిల్ల పెళ్లి చూచుకోవడానికి కూడా తల్లికి రుణం లేకపోయినదని అంతా విచారించారు. పేరావధానులుగారూ, శాంభొట్లూ కలిసేవుండడంచేత వీరమ్మ బావగారికికూడా చేసిపెడుతోంది. కొద్దిరోజులలో శాం

తమ్మకు వివాహామయినది. ఇపుడామె ముప్పురుకొడుకులు తల్లి! ఇట్టితలిదండ్రులు గలబ్రాహ్మణకుటుంబము లెన్నో గలవు. బ్రాహ్మణుల పాంఘికాచారముల నీకథ పాఠకులకు వివరముగ బోధింపగలదు.

ప్రేమ.

(ఆ. వెం.)

ఈశ్వరుని యపారమైన ప్రేమ యాతని సృష్టియం దెల్లెడను వ్యక్తమగుచున్నది. వివిధములైన వర్ణములు గలిగిన పుష్పములను పూయు మొక్కలు సూర్యభగవానుని వెలుతురులోగాని, సూర్యోదయ సూర్యాస్తమయ సమయము లందుగాని వర్షముకురియు చున్నప్పుడుగాని చూచి మనము యానందించుట లేదే! పుష్పముల సువాసనను మన మాఘ్రాణించి వానినెక్కువగ ప్రేమించుటలేదా! చీకటి రాత్రిలందుకూడ మల్లెపుష్పములు మొదలుగాగల కొన్ని పుష్పములు వికసించుటచే చీకటిలో వానితెలుపువర్ణమును బట్టి తుమ్మెదలాకర్షింపబడి తేనెగ్రోలి యానందించుటలేదే! వెన్నెలరాత్రిలందు మనమేల యానందమనుభవింతుము! ప్రేమబీజములు సృష్టియందంతటను గానవగును. ఈసృష్టి లో నేదో మానల నాకర్షింపగలయూంద మున్నది. అదిపరిశీల నతో చూచువారలకు తెలియగలదు.

ఎప్పుడు మన కేది చిత్తరంజనము గలుగ జేయునో దానియందు కొంచెముగనో గొప్పగనో యందమున్నది. కాలము మరుగుచారుచున్నది. కళావికసనపరిణామము లింకను వృద్ధినందవలసియే యున్నది. చిత్తరంజన మేది కలుగ జేయునో దానియందు ప్రేమ గాఢమగును. ఏపవిత్రమగు ప్రేమవలన తల్లికి తన ముద్దుబిడ్డను చూచినంతమాత్రమున యామె పయోధరములనుండి శిశువునకు బలమును ప్రసాదించు పాలుచేపునో, ఏపవిత్రమగు ప్రేమవలన స్త్రీపురుషులకు భార్యాభర్తలకును ప్రేమయంకురించునో, ఏపవిత్రమగు ప్రేమయొకానొక దంపతుల కుమార్తెలకును, కుమారులకును, వారితల్లిదండ్రులయెడ విధేయత నేర్పుచున్నదో, యట్టిప్రేమయే దేవునియందైనచో భక్తియనబడును.

భక్తియననేమో దానియందెంత మహాత్వమున్నదో విశదీకరింపగలగాధయొకటి మహారాష్ట్రభాషలో శ్రీధరస్వాములవారిచే వ్రాయబడియున్నది. కొంచెము భేదముతో యీగాధయే బ్రహ్మకైవర్తపురాణమున గలదు. మహారాష్ట్రభాషలోని యీగాధకు స్వభావసిద్ధముగ యెక్కువ దైవభక్తిగల స్త్రీలు జ్ఞానగర్వితులై భక్తిలేని మనుజులు, అనుశీర్షికనుంచిరి.

ఈకథలో ప్రేమపూరిత హృదయము జయము పొందునా? లేక జ్ఞాన పూరితమగు మెదడు జయము పొందునా ?

యను విషయము విశదీకరింపబడినది. శ్రీమహావిష్ణువు కృష్ణుడను నామముతో గోకులమున జన్మించినప్పు డాయూరివారందరును కృష్ణుని మనుష్యమాత్రునిగా తలంచి భక్తి చూపరైరి. అతనిని బాలుడని తలంచి యల్పునిగా చూచుచుండిరి. ఆయూరిలో బ్రాహ్మణులందరును బృందావనమున కుటీరములలో వసించుచు యజ్ఞములు చేయుచుండిరి. ఒకప్పుడు కృష్ణుడు గోపబాలురతోగూడి బృందావనమున, ననేక యాటలాడి యలసియుండెను. గోపబాలుర కాకలియు దాహమును గలిగెను. వారు కృష్ణుని కాసంగతి తెలియపరచిరి. అంత కృష్ణుడు తన కాభక్తులును చెలికాండ్రునగు గోపబాలకులను ఆసమీపముననే యజ్ఞము చేయుచున్న బ్రాహ్మణుల కడకు పోయి కృష్ణునకు ఆకలియు దాహమును గలిగెననియు అందుచే వారినడిగి అన్నమును, జలమును గొనిరండని పంపవారు బ్రాహ్మణులున్న చోటునకుపోయి అన్నమును, జలమును తమకును కృష్ణునకును యాచించిరి. వారలకు అన్నమును జలమును యీయనిచో కృష్ణునకొరకైనికే యాకలిదాహమును కొంతభాగమయిన తీర్చుటకు సరిపోవు నాహారమును జలమునైన యీయ బ్రార్థించుచు వారినిసమీపించిరి. బ్రాహ్మణులప్పుడు స్నానముచేసి విభూతిధరించి మడివస్త్రములదాల్చి మంత్రములను గంభీరస్వరములతో నుచ్చరించుచుండిరి. గొల్లవారు వారిని సమీపించినంత గొల్లలారా!

బ్రాహ్మణులమగు మేమిచ్చటనుండ గాడిదలవలె మీాదమీా దకు వచ్చుచున్నారు! దూరముగ తొలగిపొండు. అన్నము నీరు నేమియు లేవు. కృష్ణుడైననేమి గిష్ణుడైన మాకేమి? పొండు, అనుచు వారందఱును తమ్ము గొల్లలు సమీాపించు టచే తమమడిబట్టలు మైలబడినవనియు యజ్ఞోపకరణము ల న్నియు మైలబడినవనియు సణుగుకొనుచు యాసమీాపముననే యున్న నదికి స్నానముచేయుటకు వెళ్ళిరి. గోపబాలురు దీన వదనములతో కృష్ణునికడకు వచ్చి జరిగినసంగతుల నన్నిటిని యథాక్రమముగ విన్నవించిరి. కృష్ణుడు మీారు ఆబ్రాహ్మ ణుల కుటీరములకు పొండు. ఆబ్రాహ్మణపత్నులను యన్న మునకై యాచింపుడు. ఆబ్రాహ్మణపత్నుల హృదయముల యందు అతిథులయెడ దయారసము పొంగి పొరలుచుండును. వారు తప్పక మనకు కావలసినంత యన్నమును నీటిని యి త్తురు. కాన మరల మీారచ్చటికి జనుడు అనెను. గోపాలురు బ్రాహ్మణకుటీరములకుం జని బ్రాహ్మణపత్నులతో నిట్లనిరి. అమ్మలారా! శ్రీకృష్ణుడు బృందావనమున క్షుత్పిపాసాతురు డై యున్నాడు. మిమ్ములనడిగి అన్నమును నీటిని గొనిరమ్మని మమ్మంపెను. బ్రాహ్మణపత్నులు శ్రీకృష్ణుని సామాన్యమాన వునిగా నెంచక సాక్షాద్విరాట్స్వరూపుడగు విష్ణువేయని భక్తి విశ్వాసములు గలవారగుటచే దైవమే తమ భక్తి పరీక్షింప ఆగోపబాలురను తమకడకు పంపి యుండనోపునని తెలిసి

కాని యతిత్వరితగతిని, తమకు లభించిన మధురభక్ష్యభోజ్య పదార్థ పానీయాదులను తట్టలలో నునిచి వానిని తమశిరముల ధరించి తాము శ్రీకృష్ణుని జేరుటకు సమీపమని తోచిన మార్గములలో జని, దైవమును, కర్మ, భక్తి, జ్ఞానవైరాగ్య ములవలన చేరవచ్చునుగాన, నొకమార్గము వెంట పరుగెత్తిరి. ఈకథాఘట్టము ఆంధ్రబ్రహ్మవైవర్తపురాణమున నీక్రిందపద్య రూపమున తెలుపబడినది.

ఆ. వె. అరయునివ్వనమున నంగీరసులుజన్న
మొకటిభక్తిసేయు చున్నవారు
వారు వేదవిదులు వైష్ణవోత్తములు ని
ర్వాణకాంతు లధిక భక్తిపరులు.

వ. అయినను వారు మదీయ మాయామోహితులై నన్ను మాయామానుష విగ్రహునింగా నెఱుంగక యున్న వారు గావున;

చ॥ గురుతుగమీరు వారికడకుంజని యన్నము బెట్టుడంచు జె
ప్పిరనడుగుండు లేదనుచు జెప్పినదత్సుతు లున్నచోటి క
ట్లరుదుగ నేగిమాకు కృప నన్నము బెట్టుడటంచు వేడుడ
త్తరుణులు ప్రీతిబెట్టెదరు దప్పకనన్నము పుష్కలంబుగన్.

క॥ అనవిని బాలురువడిజని
వినయంబున నన్నమర్థి వేడిన విప్రు

ల్వినక నెయుండిరి గొందఱు
వినియూరక యుండిరపుడు వెసగొందరర్టే.

క॥ ధీరుడు శ్రీకృష్ణుండును
సీరియు మధువనమునందు జెన్నగునలభాం
డీరవట మూలమున సొం
పారగ వసియించి పనిచి రన్నంబడుగ౯.

తే॥ గీ॥ పరగనాకటదప్పిచే బడలియున్న
వారువెసబెట్టుడన్నంబు వారిపాలి
కరిగెదము పెట్టరో పెట్టెదరో యెఱుంగ
దెల్పు డాలస్య మొనరింప వలవదింక.

వ॥ అని పలికిన నయ్యుత్తమ మత్తకాశినులు తత్తరంబున బరమానంద పులకిత విగ్రహలై శ్రీకృష్ణ చరణార విందంబులు మనంబునం దలంచుచు దదీయ దివ్యమంగళ విగ్రహ సందర్శనానంద బాష్పధారా పూరితలోచనలై నానావ్యంజనోపేతంబైన శాల్యోదనంబును బాయసపిష్టక దధి మధుక్షీర ఘృతంబులును సువర్ణరజిత కాంస్య పాత్రిల నిడుకొని యమంద గమనంబున యాగమందిరంబులు వెలువడి యక్కజంబుగా బెక్కుదలంపులు చెక్కులొత్త శ్రీకృష్ణదర్శనోత్సుకలై శీఘ్రింబున భాండీరవటంబు సేరం జని యందు-

తే॥ గీ॥ ఉడుగణ పరీతుడైయొప్పు నోషధీశు
పగిదిబాలక పరివృతుం డుగుచునలరు

వానివటమూలముననున్న వానిశ్యామ
సుందరాంగుని గృష్ణుని జూచిరపుడు.

ఇట్లు స్త్రీలు తట్టలను తమశిరములపై నుంచుకొని పరుగెత్తుచుండగా దూరముననుండి ఆపరుగెత్తుచున్న స్త్రీలలో నొకతె భర్తయప్పుడే క్షుత్పిపాసాతురుడై కుటీరమునకే తెంచుచు కనుంగొని ఒసేయి! ఎక్కడికే! తట్టనిండ నేమియెమో వేసికొని యిట్లు పారిపోవుచున్నావు. ఆగుమాగుము అనుచు నామెను వెన్నంటిపోయెను. కొంతసేపటి కామెను యామెజడను పట్టుకొనగా ఆమె అయ్యో! అయ్యో! కృష్ణుడు కృష్ణుడు అని రోదనముచేయనారంభించెను. భర్త, నీవు అన్నమంతయు గొల్లకృష్ణమ్మకు పెట్టుటకై తీసికొని పోవుచున్నావా? ఆకలితోనున్న నీభర్తనగునాకు అన్నముపెట్టవా అనుచు నామెను కొట్టుచు నామె నింటిలోనికీడ్చుకొని పోయి యొక స్తంభమునకు కట్టివేసి నిష్కరుణుడై మోదెను. ఒక్కొక్క దెబ్బ యామెదేహముపై పడినప్పుడామె యానొప్పికి తాళజాలక కృష్ణా! కృష్ణా! యనుచు రోదనముచేసెను. కొంతసేపు యామెను మోదిమోది విసిగి యూరకుండగా నామె.

గీ. నాథ! రూపవంతమగునీ నాదుతనువు
నీదియేసుమ్ము మరియుమీ నీదెయగుట
దాచుకొనుమి యీమోహంపు తనువునిచట
ఓయి నేను గృష్ణుకడనె యుందుసుమ్ము.

ఇదే యీనీచశరీరపటాటోపమును విడుచుచున్నాను. మీతుచ్ఛమోహంపు ధాటికి లక్ష్యవస్తువుగా నున్నదియు నగు నీకనులకు మాంద్యమును అంధత్వమును చేకూర్చినది యునగు మీప్రేమంపు మవ్వంపు శరీరమును భద్రపఱచు కొనుడు! సెలవిండు! పోవుచున్నానని కృష్ణా! కృష్ణాయను చు యుస్సురనియొక్క నిట్టూర్పు విడచెను. ఉత్తరక్షణమున యామెజీవనతార, ఆత్మ, మానవజీవిత పరమావధియగు పర మాత్మ భ్రిమమునుచేరెను. భగవద్గీతలో చనిపోవునప్పు డు మనుజుడేమి తలచునో యది కలుగుననిగదా చెప్పబడినది. ఆమె కృష్ణుని తలచెను. కృష్ణునియందే యామె యాత్మ విలీ నమయ్యెను!

వేదాంతాది గ్రంథములు చదివి దేవుడిట్టివాడు అట్టి వాడనుచు తర్కములలో గెలుపొందితిమనియు, జ్ఞానులమని యు, గర్వించువారు దేవుని ప్రీతికి పాత్రులుగారు! నిష్క ల్మష హృదయముతోను, పూర్ణమైన భక్తితోను, సమర్పిం చిన దెంతకొంచెమైనను దేవుడు సంతసించును. కృష్ణు డాబుషిపత్నులకు ముక్తి నిచ్చెను. నిష్కల్మష భక్తియే ముక్తి నిచ్చుటకు రాజబాట!

సుశీల.

(జో. రా.)

నిరుపేదయగు మానవుడు మరణాసన్నుడై యున్న తఱి నతనిహృదయమండలము దురంతవిషాద మేఘాచ్ఛన్నమయియుండును. తాను పరలోకమున కేగినచో తన భార్యాపుత్రు లెట్టి దీనావస్థకు లోనగుదురోయని యతడు డోలాయమానమానసుడై దురపిల్లుచుండును. చిత్తశాంతి నశించును. పాపము దరిద్రుడగు మాధవబాబు వ్యాధిగ్రస్తుడై యుండెను. ఆతని భార్య పరమసుందరి. సద్గుణఖని. మాధవబాబు వ్యాధి విషమపరిణామము నందుటచే సుశీల మిక్కిలి విచారించుచుండెను. ఆతడాశాశూన్యహృదయుడాయెను. ఆమె దుఃఖాయత్తచిత్తయయ్యెను!

మాధవుడు పక్కపై పరుండియుండెను. ప్రక్కనే సుశీల కూర్చుని యతనికి విసరుచుండెను. సమయము నిశీథము! అనంత నీలాకాశమున తారకలు మినుకు మినుకుమనుచుండెను. ప్రకృతి నిశ్శబ్దముగ నుండెను. మాధవు డాకస్మికముగ ఆ! అమ్మో! అని కేకవేసెను. సుశీల నాథా! ఏమది? యని ప్రశ్నింప నతడు అతిభయంకరమగు స్వప్నము! నిన్నెవడో బలాత్కారము జేసి తీసికొనిపోవుచున్నట్లును నీవతనిబారినుండి తప్పించుకొన యత్నించుచు బిగ్గఱగ విలపించుచున్నట్లును కలగంటిని. ఆదుర్మార్గుని యాకార మెంతవికృతముగానున్నది? నాకింకను భయముగనే యున్నది. అనియెను.

సుశీల—నాథా! స్వప్నములు భ్రాంతిజనకములు! లేనిపోని విచారము కల్పించుకొని విభ్రాంతచిత్తులు గాకుడు. చింతలను విడనాడుడు! అనెను.

మాధవుడు—సుశీల! నీవు పుట్టినింటికి వెడలిపోవుట యుత్తమము.

సుశీల—ఏల?

మాధవుడు—ఏలనా? ఇచట నీకు తినుటకు తిండి లేదు. క్షుత్పీడితవై మలమల మాడి మరణింతువా యేమి? నామాటవినుము!

సుశీల—స్వామీ! మీరిట్లన జెల్లునా! మగడు మరణశయ్యపైనుండ భార్య పుట్టినింటికేగి సుఖంపజూచునా? ఎట్టికఠినహృదయయు రాలైనను అట్టి దారుణకృత్యము నాచరింపగలదా? మిమ్ము నామనఃపూర్వకముగ ప్రేమించితిని. మిమ్ములను వీడి నేనీలోకమున జీవింపజాలను. పతికి పరిచర్యయొనర్చుట సతికి పరమధర్మము! మి మీవ్యాధినుండి విముక్తులుగ జేయ నాశక్తికొలది యత్నింతును. నేను మరణమునకు వెనుదీయను! చావన్న నాకు భీతిలేదు!

మాధవబాబు నిరుత్తరుడయ్యెను.

ధనము లేకపోయినను సుశీల యేలోటును లేకుండ దినములు గడపుచుండెను. మాధవబా బదిగాంచి విస్మితుడై యొకనాడీవిషయమై సుశీలతో ప్రస్తావింప, నామెయొకింత

కఠినస్వరమున భగవంతు డింత యిచ్చుచున్నాడు! దినములు గడచుచున్నవి ! మీరీవిషయమై చింతింపకుడు అనెను.

మా—వెఱ్ఱిదానా! అట్లనుచున్నావు ! భగవంతు డాకాశమునుండి యాహారమును గ్రిందకు దిమ్మరించుచున్నా డా యేమి ?

సుశీల—బాగున్నది! తనభక్తుల కాతఁడెవరిచేనైన ధన సాహాయ్యము జేయించును. అందుచేతనే నళినీకాంతుడు తరుచుగా ధనమొసగుచున్నాడు.

మాధవుని లోచనములు క్రోధముచే నెఱ్ఱవారెను. శరీరము కంపించెను. తీవ్రస్వరమున నాతడు ఏమీ! ఆదుర్మార్గులు—కుటిలమార్గానువర్తులు—పయోముఖ విషకుంభములు—గోముఖవ్యాఘ్రములు— మానవరూపమున నున్న రాక్షసులొసగు ధనము గైకొనుచుంటివా? వారి దుష్ప్రవర్తన నీకు దెలియదా సుశీలా !

ఇంచుకేనియు చలింపక సుశీల ప్రాణేశ్వరా ! నేనదంతయు నెరుంగుదును కాని యది భగవత్సహాయముగ మాత్రమే భావించి గైకొనుచుంటిని అనెను.

మాధవుడు—సుశీలా ! వలదు! అధనము మనకు వలదు! ఎపుడో యొకప్పుడు నీకు వారపరిమితవిచారము కలిగింతురు !

సుశీల—నాథా! మీయెడ నాకు గలప్రేమ మపారము! మీ రణుమాత్రమైన నాశీలమునుగూర్చి శంకించు నవసరములేదు! నాపతిభక్తి నన్ను రక్షించును.

ఇట్లని యామె వస్త్రాభ్యంతరమునుండి యొకబాకును దీసి నాపవిత్రశీలమునకు కళంక మాపాదింప నెవ్వరైన ప్రయత్నించినచో, నీకృపాణమే నాకు శరణ్యము. అని పలికెను.

మాధవబాబు నీరవుడాయెను.

ప్రమోదకుమారుడు భాగ్యవంతుడు—సుందరుడు-సుగుణశాలి కాని దుర్మార్గస్నేహమువలన నతడు మద్యపానాది దుర్వ్యసనాధీనుడై పోయెను. నళినీకాంతుడు ప్రమోదకుమారునకు మధుసేవ- వారకాంతలయం దాసక్తి గలిగించి చాల ధనము సేకరించి యుండెను. అతని సుగుణములన్నియు నశించెను. నిరంతర మధుసేవ-రేయింబవళ్లు పణ్యాంగనలతో వినోదించుట, మానవతులగు సుందరాంగుల పొందుగోరుట, ఇట్టికార్యములయందు నిమగ్నుడై యతడు కాలమును గడపుచుండెను. పాపము ఏదుర్ముహూర్తమున సుశీల యతని కంటబడెనో యాక్షణము నుండియు నళినీకాంతునికి గొంతధనమిచ్చి, పలుసారులు ఆసుందరిని గొని రావలయు ననెను. అట్లొనర్పుటకు నళినీకాంతున కిష్టము లేదు. దినములు గడచినకొలది ప్రమోదకుమారు డతని తొందర

చేయసాగెను. ఒకనాడు నళినీకాంతు డీవిషయమై సుశీలతో సంభాషింప బయలుదేరెను. కాని హృదయము కలచివైచి నట్లయ్యెను. అకారణముగ భీతిజనించెను. కాయము గగుర్పొడిచెను. అనేక వికలభావము లతని హృదయమున నుత్పన్నమయ్యెను. వెంటనే మద్యముసేవించి యతడు సుశీల గృహమున కరిగెను.

సుశీల—ఏలవచ్చితివి.

నళినీ కాంతుడు—నీకొరకే.

సుశీల—ఉ. ఊ!

నళి—సుందరీ! నాదొక్కమనవి! ఏదికోరినను నీకొసంగెదను! నాయజమాని నొక్కమారు సందర్శించెదవా,

సుశీల—రోష కషాయితాక్షియై తనను సమీపించు చున్న యతనికి బాకును జూపి ఆగుము! బుద్ధిహీనుడా! నీకు తల్లిలేదా, అక్కచెల్లెండ్రు లేరా! ఒక్కఅడుగు ముందువైచినచో బాకుతో పొడిచి చంపుదును అనెను.

నళినీకాంతు డామెరూపమును గాంచి భయకంపితుడాయెను. ఆకుల స్వరమున నతడు నిజమంతయు నుడివి తన పశ్చాత్తాపమును వెల్లడించెను.

సుశీల— నన్నతని సన్నిధికి గొనిపొమ్ము.

నళినీకాంతు డప్పుడేయొనర్చి వెడలిపోయెను! పరిమోదకుమారుడును సుశీలను వీక్షించి యానందసంభ్రమాశ్చర్యా

న్వత స్వాంతుడై సుశీలా! నాపైనిన్నాళ్లకా నీకు దయకలిగి నది! అనుచు నామెను స్పృశింప బోయెను.

సుశీల గంభీర స్వరమున, ఆగుము అనెను. ప్రేమాంధుడగు ప్రమోదకుమారు డది వినిపించుకొనక యామెను కౌగిలించుకొనబోయెను. అతని కపుడామె కరమునందలి బాకు తటిల్లతవలె తళుక్కుమనియెను! అతడు వెనుకకు తగ్గెను.

సుశీల—ఓయీ! పరనారీమణుల నిట్లు పరాభవింప చెల్లునా? పాపముకాదా! నీవు భాగ్యవంతుడవు! ఎందఱు మానవతులకు పరాభవము గలుగజేసితివో? నీవు ధనసహాయ్యమున నీనేరములనుండి తప్పించుకొనుచున్నావు. పోనిమ్ము! నీవు మరణించిన పిదప ఆపరాత్పరుని యెదుట నీధనము పనిచేయునా? నీమిత్రులు సాయపడుదురా? ఈదుర్బుద్ధుల విడనాడుము! అంధునివలె నాచరించిన పాపముల కనుతాపమందుము. సద్గుణ సంశోభితుడవు కమ్ము. శక్తియున్నంతవఱకు బీదసాదల పోషింపుము! స్వార్థపరుల స్నేహముల విరమింపుము! నీ వాచరించిన పాపకార్యముల దలచుకొనిన నీహృదయము వికలితమగుట లేదా?

ఆమె హితబోధ యతని కమృతోప మానమయ్యెను. అత డామెపాదములపై బడి క్షమింపుమని వేడెను! ఆమెనోటినుండి అప్రియత్నముగ కుమారా! లెమ్ము అను వాక్య

ములు వెలువడెను. ఇరువురి లోచనము లానందాశ్రుప్లావితములయ్యెను!

ఇదివిని మాధవబా బానంద పారవశ్యమున సుశీలా! నిజముగా నీవు సుశీలవే యని యామెను ముద్దాడెను.

లాటరీలో మాధవునకు నలుబదివేల రూపాయలు వచ్చినవి! వారిదారిద్ర్య మంతరించెను. మాధవబాబు ఆరోగ్యవంతుడై ధనకనక వస్తువాహన సమృద్ధితో కాలముగడుపుచుండెను. సుశీలవంటి భారతరమణీమణులెందరో యీదేశముననుండుటవలననే, యీ బానిసదేశమిప్పటికిని దైవభక్తియు పాపభీతియు గలిగి పాశ్చాత్యదేశముల తలదన్నుచున్నది. పాతివ్రత్యమే యీదేశము నెప్పటికయిన రక్షింపగలదు.

కొంటిగోరువంక.

(బు. వ)

విక్రమజిత్తనే రాజొకడుండేవాడు! అతడు తన ఐశ్వర్యమును చూచుకొని గర్విస్తూ ఉండేవాడు.

ఒక చిట్టిగోరువంక ఆరాజుగారి మేడప్రక్కనే వున్న ఒక చెట్టుమీద గూడుకట్టుకుని మేడలోనున్నవాండ్ర చర్యలను కనిపెట్టుతూ ఉండేది.

ఒకరోజున రాజుగారి చిన్నకొడుకు బంగారపు మొహిరీతో ఆడుకుంటూవుంటే మనకొంటెగోరువంక ఆమొహిరీని సేవకులు చూడకుండా తీసుకొని పోయి తనగూటిలో పెట్టుకుని మొహిరీ దొరికిన గర్వముతో.

"ఎంత భాగ్యశాలినైతి
ఎంత భాగ్యశాలినైతి!"

అని పాడడం మొదలుపెట్టింది.

గోరువంకపాటలను రాజువిని దానిగూడు వెదకుడని పరిచారకుల కాజ్ఞాపించాడు. సేవకు లాగోరువంకగూడు వెదకి రాజుగారి పేరుతోవున్న మొహిరీని తీసుకొని వచ్చి రాజుగారికిచ్చేరు.

తెల్లవారి రాజు లేవగానే గోరువంక,
"అహాహా! రాజెంతలోభి
అహాహా! రాజెంతలోభీ"

అని పాడడం మొదలు పెట్టింది.

రాజుగారు తనకువచ్చిన చిక్కునకు చింతించి ఏమీ పాలుపోక మంత్రిగార్ని సలహా అడిగేరు. మంత్రిగారు మళ్ళీ మొహిరీని తీసుకుని వెళ్లి గోరువంకగూట్లో పెట్టి శాంతంగా వ్యవహారము రాజీ చేసుకోడం మంచిదన్నారు. రాజుగారి ఆజ్ఞప్రకారము సేవకులు మొహిరీని గోరువంకగూట్లో పెట్టే

రు! కాని తెల్లవారగానే గోరువంక పాట ఇంకోవిధంగా మొదలు పెట్టింది.

"రాజు నాకు భయపడియెను.

రాజు నాకుభయపడియెను!"

గోరువంక పాటవినగానే రాజుగారికి కోపము మితిమీరిపోయింది! తనంతటి గొప్పవాడ్ని గోరువంక ఇల్లా కూస్తుందా? రాజుగారు తనచెవులను తానే నమ్మలేక పోయాడు. కాని సేవకులందరూకూడా అల్లాగే చెప్పడంవల్ల రాజుగారు ఆగ్రహ పరవశత్వం కలిగిగోరువంకను పట్టుకు తీసుకొని రావలయునని సేవకుల కాజ్ఞాపించారు.

రాజుగారి సేవకులు గోరువంకను పట్టుకోడానికి వలలు, తాళ్లు, డొంకెనలు, పట్టుకొని వెళ్ళేరు. సేవకులకు దొరకకుండా గోరువంక ఎగిరి ఎగిరి చిట్టచివరకు పట్టుబడిపోయింది. సేవకు లాపిట్టనితీసికొనివెళ్ళి రాజుగారిముందర బెట్టారు.

రాజుగారందుకు సంతోషించి గోరువంకమీాది పగదీర్చుకోవడమెల్లాగని మంత్రిగార్నడిగేరు! రాజుగారికోపం తీరేవిధంగా చెప్పడానికుపాయము తోచక మంత్రిగా రూరకున్నారు! రాజుగారికి కోపం ఆగిందికాదు. దీన్నితినివేసి దీనిపొగరణుస్తానని నిశ్చయించు కొన్నారు.

రాజుగారు గోరువంకను తీసుకొనివెళ్ళి రాణీగారికిచ్చి వంట చెయ్యించమని చెప్పేరు! వెర్రిగోరువంక చిక్కులో బడి తప్పించుకొనడాని కాలోచించడం మొదలుపెట్టింది! రాణీగారి వంటలక్క గోరువంకను కోయడానికి కత్తి పట్టుకొని రాగానే చిట్టిగోరువంక, చిత్రమైన పాటలు పాడడం మొదలుపెట్టింది. వంటలక్క గోరువంక పాటలో లీనమయింది! పాట విన్నాక తరగవచ్చునని ఆవిడవూహ! రాణీగారు దానిపాట కుబ్బిపోయి ఇలాటిదాన్ని చంపడమెలాగ! అని ఆలోచన మారంభించినారు. అంత గోరువంక సమయం కనిపెట్టి దయామయురాలవగు నోమహారాణీసాహేబా! నా పాట మీకు నచ్చినట్లుంది! కాని నానాట్యముకూడా మీకు కనపర్చవలెనంటే యీ యిరుకు పంజరంలో వీలు లేకుండా వుంది! దయయుంచి నన్నొక్కసారి బయటకు తీసి నా ఆట కూడా చిత్తగించి పిదప మీచిత్తము వచ్చినట్లు చేయుండని ప్రార్థించింది.

అంతమాత్రంలో ఏమిమునిగిందని రాణీగారు గోరువంకను తీసి విడిచిపెట్టేరు! గోరువంక మనోహరంగా నాట్యమారంభించినది! రాణీగారు గోరువంక పాటకు, ఆటకు, మురిసుపోతూ ఆనందసాగరంలో యీదుతున్నారు! గోరువంక ఆడుతూ ఆడుతూ అకస్మాత్తుగా తుర్రుని ఎగిరి మాయమయింది!

రాణీగారు, వంటలక్క, రాజుగారేంజేస్తారో అని హడలిపోయారు! కాని రాణీగారొక వుపాయం ఆలోచించారు. అప్పుడే సమీపంలో గంతులువేస్తూవున్న ఒకపిట్టను పట్టుకుని కూరవండి వుంచారు.

రాజుగారు సభచాలించి భోజనానికింటిలోకి వచ్చారు. పొగరుబోతు గోరువంకకూర తినాలని రాజుగారుత్సాహపడి గోరువంకమాంసము స్వయముగా తెమ్మని రాణీగారికాజ్ఞాపించారు! రాణీగారు జంకుతూజంకుతూ పిట్టకూర తెచ్చి రాజుగారి ముందరుంచారు! రాజుగారు ఆమాంసముతిని గోరువంక మాంసమేకదా అనుకుని తృప్తిపడ్డారు!

సమీపమందున్న చెట్టుమీదనుంచి దీన్నంతా చూస్తూవున్న కొంటెగోరువంక తటాలున-

"పిట్టను తినుచుండె రాజు
పిట్టను తినుచుండె రాజు"

అని మళ్ళీ పాట ఆరంభించినది.

కొంటెగోరువంకచేత కలిగిన భంగపాటుకు రాజుగారు సిగ్గుపడి తలవంచుకొన్నారు. కాని పిట్టమాంసము వండిపెట్టి తనకి ఇంకో అవమానము కలగడానికి కారకురాండ్రయిన రాణిని వంటలక్కను తన యింటిలోనుంచి వెళ్ళగొట్టేశారు.

తరువాత రాజుగారు గోరువంక జోలికెన్నడూ పోలేదు. అమాయకులగు పూర్వపు రాజులమీద యిట్టి పిట్ట

కథలు అనేకము ప్రబలియున్నవి. వాటి యథార్థమును నేటి ప్రజలెట్లు నమ్మగలరు! ఇప్పటి రాజులలో కూడ దున్నపోతు యీనినదనిన దూడను కట్టివేయమనువారు లేరని ఎవ్వరును చెప్పజాలరు!

జనానాలో జయచంద్రుడు.

(సింహగర్జనుడు)

రాత్రి పదిగంటలయినది. కోమటివీథిలో యింకను వంటలగుచున్నవి! రాచవారియిండ్ల రెండవ నిద్రనమయమది! బ్రాహ్మణులు భోజనములను ముగించి నిద్రాదేవికి దాసులు కానయియున్న తరుణమది! పంటకాపులు పొలము నుండి వచ్చి వేడినీళ్ళ జలకమాడుచున్న కాలమది!?

మన జయచంద్రుడు పౌరుష ప్రధానులయిన రాచ వారియింట జన్మించిన క్షత్రియుడు, లక్ష్మీపుత్రుకు, జమీాం దారీ లేదుగాని కుటుంబపోషణకు తగినయాదాయముకలదు. తన తాతముత్తాతలకు పేరుచివర రాజు అను క్షత్రియోచిత సంజ్ఞయున్నను తానాపేరును పెట్టుకొనక రాజపుత్రస్థాన వీరులపేరు మనజాతిలో ప్రబలవలెనను వ్యగ్రోత్సాహమున విజయరామరాజను తనపేరును బడిలో చదువుచున్న రోజుల లోనే జయచంద్రుడని మార్చుకొనెను.

౨

ఇందుమతి పదునయిదు వత్సరముల బాలిక. చిన్ననాటినుండియు గారాబమున పెరిగిన సంపన్నక్షత్రియుని యింటి యేకపుత్రిక! బాల్యమున పురాణపఠనము సద్ధర్మజ్ఞానముతో నేర్చుకొనిన క్షత్రియ స్త్రీ. వివాహమయి రెండేండ్లుమాత్రమయినది. అత్తమామలుగాని ఆడపడుచులుగాని వదినా మరదళ్ళుగాని లేని జయచంద్రునియింట విచ్చలవిడిగా భర్తతో హాయిగా కాలము గడుపుచున్న మన యిందుమతికి తల్లిదండ్రులిడినపేరు యిందుమతికాదు! రాచవారియింట బాల్యమున తమ బాలికలకు సాధారణముగ చేయుచున్న నామకరణములు మాకు తెలియవు.

3

ఇందుమతీ జయచంద్రులానాటి రాత్రి పదిగంటలయి నపిదప యీక్రింది విధముగ మాట్లాడుకొనుచుండిరి.

ఇం—ఇంతరాత్రివరకు యేమిచేయుచున్నారు? పాపము తీరుబడి లేదు కాబోలు! పగలు మీరు చేయుచున్న పనిపాటలు నే నెరుగనివి కావు. పొలమునకు వెళ్లుటయే యుబ్బురమైనది! ఎంతకాల మీరీతిగఁ గడపెదరు? మీతండ్రిగారిదేరీతిని కాలక్షేపము చేసియున్నారా? మాట్లాడ రేమి? దొంగనిద్రయా? అని కితకితలు పెట్టినది.

జ—ఒక్కమారు వెఱ్ఱినవ్వునవ్వి "నీవెరుగనిదేమున్నది? మనకింకను దైవము పిల్లలనయిన యీయలేదే! అప్పుడే నీకు సంసారతాపత్రయ మెక్కువైనటులున్నది! కాలక్షేపమునకు ఏదో ఒకకార్యము తలపై పెట్టుకొనవలయును గదా! అందు మాతృభాషాసేవ సామాన్యమయినదికాదు. సర్వజనోపయోగమయినది. విద్యాజ్ఞానములులేని మన బానిస దేశీయుల కీరోజులలో యింతకంటె చేయదగినది లేదు. నీవుమాత్రము చదువుసంధ్యలులేని మూఢురాలవుగనుకనా? మీయమ్మగారానాడు పురాణపఠనము నేర్ప నే నీనాడు—

ఇం—అదేమిటి కొంతచెప్పి నీళ్ళు నములుచున్నారు. ఎందు కావెఱ్ఱినవ్వు? మీరు నాకు నేర్పునదేదియు లేదు.

జ—లేదా! నేర్పునది లేదా! నేర్పునదిలేదా యిందుమతీ!

ఇం—చాలులెండి. పురుషులకు సిగ్గులేదు కాబోలు. ఇంత బరిదిగి పోయినారేమి!

జ—ఏండ్లుగడచినకొలదియు బరిదిగుటలో యాక్షేపణమేమున్నది? బాలిక ప్రౌఢయగుటయు, యౌవనుడు పురుషుడగుటయు, కొంతకాలమయిన తరువాతనేకదా!

ఇం—నిజమే! మీతో నేను వాదులాడలేను. పదుకొండి. నేను పోయెద.

జ—ఎక్కడికి?

ఇం—నా మంచముమీదికి.

జ—అంతేకద! వెళ్ళనివ్వను.

ఇం—ఏదీ! చూద్దాము.

౪

రాత్రి నాలవయామము జరుగుచున్నది. కాని ఆపడకగదిలో దీపమారిపోవుటవలన అపుడు రాత్రియింకను యెంతయున్నదో యిందుమతికి తెలియలేదు. నిద్రనుండి మేల్కాంచి తనప్రాణనాథుడింకను మేల్కొనలేదని గుర్తించి, ఇంకను యెంతరాత్రియున్నదో చూచుటకు దీపమును వెలిగించి, గడియారము చూచెను! మూడుగంటల యిరువదినిముషముల యినది. ఇంకా తెల్లవారుటకు చాలరాత్రి యున్నది. కాలక్షేపముసేయుటకు ప్రాణనాథుడు లేవలేదు! యౌవనులకు రాత్రి నాలవయామము సుఖకాలక్షేపమునకు తగిన సమయమా ? ఏమో! తెలియదుగాని యిందుమతి పాపము! ప్రాణేశ్వరునివైపు దీపము వెలుగున తదేకదీక్షతో చూచుచు, ఆతడింకను మేల్కొనమికి గినియుచు, యిటునటు పచారుచేయుచు, కొన్నినిముషములు గడపెను! అయ్యది విరహావేదనయని యౌవనులగు కవులు వర్ణింపవచ్చును! ముసలిదంపతులు నవ్వవచ్చును! కాని యిందుమతి ప్రౌఢకాదని మానమ్మకము !

ఇంతలో జయచంద్రుడు మేల్కాంచెను. చూచీచూడ నటుల తనధర్మపత్ని యిటునటు పచారుచేయుచుండుటయు, దీపము వెలుగుచుండుటయు గాంచి, కొంచెముసేపు నిరీక్షించి, తనకు సమీపమున నేయున్న ఆదీపమును సన్నని గాలితో ఊది ఆర్పివేసినాడు. మన యిందుమతి దీపమారుట గాంచి తన ప్రాణనాథుని శయ్యపై ఒక్కపెట్టున వోరగిల బడి—

ఇం—అమ్మదొంగా! నిద్రఅనుకున్నాను. దీపమెందుకార్పినారు ?

జయ—అబ్బ ! ఎవరది ? యిందుమతీ ! ఇదిదేమిటి వికారం ?

ఇం—నాథా! మీదా వికారం! నిద్రపోతూవున్నట్టు నటింపా ?

జ—ఇపుడేమెలుకువవచ్చినది. నీవెంతసేపై మేలుకొన్నావు ?

ఇం—మీరు మేలుకొనుటకు పూర్వమే !

జ—ఇంకాచాలారాత్రియున్నదికాబోలు !

ఇం—తొలికోడికూచి అరగంటయైనది ! నాలుగు గంటలు కావచ్చినది !

జ—అయితే నేను బండికి కాకినాడ వెళ్ళవలసిన పనియున్నది. వేళఅయినదనుకొంటాను !

ఇం—యీవేళే వెళ్ళాలా ?

జ—ప నేమున్నది ?

ఇం—గజదొంగ ! అంతాతమాషా! నాటకం ! నంగ నాచి ! ఒకబుగ్గనీరు రెండవబుగ్గ పాలూను పాపం !

జయచంద్రుడింక మాటాడలేదు. ఇందుమతీజయచంద్రు లీరీతిగ తమ వివాహమైన పిదప ఆరేడువత్సరములు గడపినారు.

౫

ఇపు డిందుమతికొక కుమారుడు ! ఆడపిల్లలు లేరు. స్త్రీకి సహజమైన సంతానవాంఛలో ఆడపిల్లలు ముఖ్యులు గదా !

జయచంద్రుడు భాషాప్రియుడై తనకు యుక్తమని తోచినరీతిని మాతృభాషా సేవచేయుచున్నాడు. తనకు భూములవలనవచ్చు ఆదాయము భుక్తికిని భాషాసేవకును మాత్రము సరిపోవుచున్నది ! ఇట్టిభాషాప్రియుడు తనసహచరులతో తరచు సంచారము చేయుచుండుటయు, సాహిత్యపరిషత్సభలకు, రాజకీయ సభలకు, ఆంధ్రదేశమంతయు తిరుగుచుండుట, పాప మతనికొక సంతోష కార్యముగ పరిణమించి, క్రమముగ దురలవాటయి పోయినది.

ఇతడు గ్రామమున లేనిరోజులలో పాప మిందుమతి తన చిన్నికుమారునితో కాలక్షేపము చేయుచుండుట మా

మోహ్నాలు. ఆచిన్ని పాపడే ఆడపిల్లయైనయెడల ఆమెకు పూర్తిగ పనిగలిగి యుండెడిది. కుమారునకు తల్లిచేయుగలిగిన సంరక్షణయంతయు చేయుచుండెను గాని పాప మామెకు ఆడపిల్ల కలుగలేదను విచారముమాత్రము ఎంతకాలమునకును తీరుటలేదు ? ఇప్పటికి కుమారున కేడువత్సరముల వయసు వచ్చినది గాని తిరుగా యిందుమతికి సంతానము కలుగలేదు. ఆమె కిదితప్ప వేరులోటేమియు లేదు! గృహమున పనిపాటులు చేయుటకు దాసదాసీజనము వారికవసర మయినంతవఱకు మాత్రమే గలరు !

౬

ఇట్లుండ జయచంద్రు డొకనాడు కాకినాడనుండి యింటికివచ్చెను. ఇందుమతి భర్తకు చేయదగిన యాదరమంతయు చేసి, అతనిని కుశలప్రశ్న చేసి, అతని సంచారవార్తలు వినగోరెను. ఆతడును సంచారవార్తలను విసుగులేకుండ చెప్పుచు, "కాకినాడలో నిన్ను మించినసౌందర్య యనదగుచంద్రరేఖ యనుకన్య క్షత్రియజాతిలో ప్రబలిన ఘోషాదురాచారమును పారదోలి పరిషత్సభలో క్షత్రియస్త్రీలలో "విద్యావ్యాప్తులు" అనుశీర్షికక్రింద దీర్ఘమయిన యుపన్యాసము నిచ్చినది సుమా" యనెను.

ఇట్లు కొంతకాలము సంభాషణ జరిగినపిదప, ఉభయులును భోజనము గావించి పడకటింట ప్రవేశించిరి, అంత.

జ—ఇందుమతీ! మనజాతిలో ఘోషాపద్ధతి నిన్నగాక మొన్న ప్రబలినది సుమా !

ఇం—నిజమే! పురాణములు గూడ నట్లే చెప్పుచున్నవి కాని ప్రబలిన దురాచారము కొంతకాలమునకు గాని మారనేరదు.

జ—ఎందుకు మార్చరాదు?

ఇం—నలుగురుతోపాటు నారాయణ యనవలెను గాని ఒక్కమారు మార్చుట యెట్లు ?

జ—అట్లయిన నీయుద్దేశమేమి ?

ఇం—మీరు మీజీవితము మనసంఘస్త్రీసముద్ధరణమునకు వినియోగింపరాదా ?

జ—అట్లే చేయబూనుకొనుచున్నాను.

ఇం—చంద్రరేఖ మీకు ఆదర్శనీయమై యుండును కాబోలు.

జ—నిజమే ! నీవంటి పిల్లలతల్లి ఎంతవిద్యాధికురాలైనను కన్యవలె ఆదర్శనీయ కాజాలదను కొనెదను !

ఇం—మీ యాశీర్వచనమున పిల్లవాడి తల్లినేనైతినిగాని ఆడపిల్లతల్లిని గూడ నైనగాని పిల్లలతల్లి నెట్లగుదును ?

జ—దైవమిచ్చిన కాకపోదువా ?

ఇం—మీాయుద్దేశమిక దైవమునే నమ్మికొని యుండు మనియా ?

జ—ఎంతకొంటెదానవు ? ఆరేడుసంవత్సరములనుండి తిరుగా సంతానము లేదనియా నీవిచారము !

ఇం—అంతేకాదు.

జ—అట్లయిన నీయభీష్టము సిద్ధించునుగాక యని యాశీర్వదించెను !

౭

జయచంద్రుడు సుమా రిరువది దినములనుండి పిఠా పురములో నున్నాడు ! ఇంటికిరాలేదు. ఇందుమతి యను మానము దినదిన ప్రవర్ధమానము కా జొచ్చెను. ఒకనాడు తన పడకటింట శయ్యపై వ్రాలి యిట్లాలోచింప దొడం గెను ! నాయుద్దేశము నిజమే కావచ్చును. లేనియెడల నాలుగు దినముల కొకనాడయిన యింటికివచ్చి వెళ్లుచుండిన నాప్రాణ నాథు డింతకాలమునుండి యేలరాలేదు ? ఏమాత్రము సందు దొరకినను కాకినాడ వెళ్ళుట యీాయనకాచారమైనది ! కా కినాడలో చంద్రరేఖ యెవరు ? ప్లీడరుగారి కొమార్తెయా ! ఆమె నంతగా పొగడుటకు కారణమేమి ? నిజముగ స్త్రీకి ఘోషా యనర్థదాయకము కాదని వారు తలచినయెడల నదే నిజమైనయెడల ఆమెచరిత్ర యథార్థమును చాటుగలదు. ఏమై నను నాబాల్యమునుండియు నన్ను పెంచిన బాలామణిని కా

కినాడపంపి ఆయుదంతము తెలిసికొనెదగాక! ఇట్లనుకొని తనదాసియగు బాలామణిని యీయుదంతమంతయు చెప్పి వివరము తెలిసికొనిరమ్మని పంపెను. బాలామణి కాకినాడ వెళ్ళి అచటనున్న క్షత్రియుల యిండ్లన్నియు తిరిగెను గాని విద్యాధికురాలగు క్షత్రియకన్య లెవరును యామెకు గాన్పింపలేదు. ఆగ్రామమున క్షత్రియులయిండ్లే రెండుమూడుకన్న హెచ్చులేవు. ఉన్నవాటిలో విద్యాప్రియులు లేకపోలేదు గాని స్త్రీవిద్యాప్రియులు మాత్ర మెవరును గాన్పింపరు!

౮

జయచంద్రుడు నేడింటికివచ్చెను! ఇందుమతి చిరకాల దర్శన మనుచు లోనికి తీసుకొనిపోయి, యథోచిత మర్యాదలను జరిపెను. మన జయచంద్రుడు రాత్రియంతయు నిద్ర లేక బడలికగలిగియున్నవానివలె గాన్పించుచుండెను. అతడుదయ మెనిమిదిగంటలకే యిల్లుచేరెను. పదిగంటలగుసరికి భోజనము గావించి, బడలికచేత గాబోలు! యిందుమతితో యేమియు చెప్పకయే తన పడకటింట దీర్ఘనిద్రా పరవశుడయ్యెను! పాపము మనయిందుమతి కీచర్యయంతయు క్రొత్తగా గాన్పించుచుండెను. బాలామణి నేటికి నాలుగురోజులయినను యింకను రాలేదు! ఆమె యెచటికి బోయియుండును? కాకినాడ వెళ్ళుట కిన్నిరోజు లెందుకు? ఏమో! ఎచటికి వెళ్ళినదో యనుకొనుచు పడకటింటి సమీపమున సుఖాసీన

రై యాలోచనా నిమగ్నయై, యున్నతరుణమున, బాలామ ణి వచ్చెను. వచ్చి దొంగ దొరకినాడు యనుచు చిరునగవు తో యిందుమతివైపు చూచి మాట్లాడుట కారంభింప బూ నుటయు, యిందుమతి తననాధుడు యింట పరుండియుండె నని సంజ్ఞచేసి, వసారాగదిలోనికి తీసుకువెళ్ళి, సంగతి సంద ర్భము లడిగెను. బాలామణియిట్లు చెప్పెను. కాకినాడలో క్షత్రియుల యిండ్లలో విద్యాధికులగు కన్యలెవరును లేరు. ఒకవేళ యుండుటయే నిజమైనయెడల నీవెరిగాని నీనాధు డు కాకినాడపేరు చెప్పునా? అతడు సభలునిమిత్తము కాకి నాడవచ్చుచు పిఠాపురము మకాముగ నున్నాడని విశ్వప్ర యత్నము మీాద కాకినాడలో తెలిసికొని, పిఠాపురము వెళ్ళి, కుక్కుటేశ్వరాలయ సమీాపములో బసచేసితిని. మనజయ చంద్రుడు ఎవరో కవిగారట! సాక్షిఅనే పుస్తకము వ్రాసి నారట! వారి యింటిసమీాపములో మకాముచేసి యుండెనని యు, నీవుచెప్పిన చంద్రరేఖ పిఠాపురము రాజుగారి దాసీపు త్రిక యనియు రెండురోజులకు తెలిసికొంటిని! ఆమెయే క్ష త్రియ కన్యకయని చెప్పుకొనుచు సభలకు వెళ్ళుచున్నదని యు, మన జయచంద్రుని కాకినాడ సభలోచూచి, మోహిం చి, రహస్యవర్త మానముల నంపెననియు, అవ్యామోహ మున కావచ్చును! ఆమెయుదంతము గ్రహింప మనజయచం ద్రుడు పిఠాపురమున ప్రవేశించి యీా 15, 20 రోజులనుండి

యు ఆమెయుదంతము సక్రృచ్ఛము తెలిసికొని, ఆమెను కలసుకొనకుండగనే యింటికి చేరెననియు, దెలిపెను. "ఇదా గమ్మత్తు" అనుకొనుచు యిందుమతి మండువాలోకి వచ్చునంతలో, జయచంద్రుడు, యిందుమతీ, యని పిలచెను.

ఇం—ఏమి సెలవు? బడలిక తీరినదా ? చంద్రరేఖ కుశలమా ?

జ—ఆదేమిటి, చంద్రరేఖ యనుచున్నావు !

ఇం—మిమ్ములను మోహించిన క్షత్రియకన్య !

జ—వెర్రిదానా? చంద్రరేఖ క్షత్రియకన్యగాదు!

ఇం—మీరే చెపితిరే !

జ—పొరబాటు ! ఆమె యుదంతమంతయు దెలిసికొనుటకే, యిన్నినాళ్ళయినది. క్షత్రియకన్య యైనయెడల, ఆమె సాహాయమున జాతిలో ప్రబోధము గల్పింప సంకల్పించితిని! నీయందు నా కెపుడును ప్రేమ పోజాలదు! నీసాహాయముననే క్షత్రియ సంఘోద్ధరణము గావింప బూనుకొన దలచితిని !

ఇం—ధన్యురాలను! చంద్రమతి క్షత్రియకన్యక అయినయెడల మీకంటికి ముసలిదాననగు నన్ను మరచిపోయి యుందురేమో?

జ—కార్యము నెరవేర్చుట కుపాయముగ దలచితిని గాని నపరిమాణముగ వివాహమాడిన, నిరుపమాన రూప

రేఖా విలాసవతివగు నిన్నా? ఇందుమతీ! మరచిపోవుట! అని చేతితోలాగి, నీవు ముసలిదానవా? అనిబుగ్గమీద ఒకపోటు పొడచెను.

ఇం—ఇది రాత్రిగాదు!

జ—ఈరోజులలో యౌవనులకు రాత్రింబవళ్ళతో నిమిత్తము లేదు.

ఇం—ఆరోగ్యము గాపాడుకొనవలదా?

జ—నిజమేగాని!

ఇం—నేను చంద్రరేఖను గానే!

జ—అదుగో! తిరుగ అనవసర ప్రస్తావన చేయుచున్నావు! నేటితో ఆ కులటను మరచిపొమ్ము!

ఇం—అయితే మీ సెలవుకు బద్ధురాలను.

కారణాంతరమువలన ఇందుమతీ జయచంద్రుల దాంపత్య సౌఖ్యమున కొకింత హృదయవేదన తటస్థించినను, ఆదంపతులు ముప్వురు పిల్లలకు తలిదండ్రులై, సుఖ కాలక్షేపము గావించుచున్నారు! ఇందుమతికి యిరువురు ఆడపిల్లలు కలిగినారు! కావలసినంత పనిగలిగినది! ఏమాత్రము సావకాశమున్నను, యీదంపతులు క్షత్రియ జాత్యభివృద్ధికి పాటుబడ బద్ధకంకణులై, పశ్చిమగోదావరిలో సంచారము గావించుచున్నటుల తెలియుచున్నది. వీరిచరిత్రము క్షత్రియజాతికి ఆదర్శనీయమయినను చాలునుగాని ఇపుడు క్షత్రియకుటుం

జనులయొక్కయు భారతీయులయొక్కయు అన్యోన్యత, భాషాభిమానము, దేశసేవానురక్తి, విద్యాభిలాష యేతీరునను న్నదో ఒక్కమారు సింహావలోకనము గావించుకొనవలెనని కోరుచున్నాను. ఇట్టికథలు చదివి, వారిభావ్యభివృద్ధికి సర్వ విధముల తోడ్పడుమని యీకథారచయితయొక్క ప్రార్థన!

భగవదిచ్ఛ

(ఒకరు)

౧

కిశోరమోహనుడు కలకత్తాలోని భాగ్యవంతులలో నొకడు. ఆతడు చాల ధనము వర్తకముజేసి గడించెను. అత నికి ప్రభాతచంద్రుడను పుత్రుడుండెను. ప్రభాతచంద్రుడు సుందరుడు, పరోపకారపారీణుడు. అతడు బి. ఏ. ప్యాసయి యుండియు నేయుద్యోగమును జేయక ఆనందలోలుడై కాల ము గడపుచుండెను. ప్రభాతచంద్రుడు స్వర్ణపురవాసియగు నొకబీదగృహస్థుని తనయను వివాహమాడెను. ఆమెపేరు శశికాంత. అనుపమాన సౌందర్యవతి! ప్రభాతచంద్రునివలె నే దయార్ద్రహృదయ! ప్రసన్నకుమారుడు ప్రభాతచంద్రు ని పుత్రుడు! వీరిట్లు సుఖముగ కాలము గడుపు చుండిరి.

కొన్నివత్సరములు గడచెను! కిశోరమోహనుడు సతి ని సతియు మరణించిరి. సుఖాభిలాషియగు ప్రభాతచంద్రు

డనుదినము మిత్రులకు విందులొనర్చుచు ధనమపరిమితముగ వ్యయపరచు చుండెను. కాని ఆవిధముగ నతడెన్నాళ్ళు విందులు చేయగలడు? క్రమముగా కిశోరమోహను డార్జించిన విత్తమంతయు ఖర్చయిపోయెను!

౨

ప్రభాత చంద్రున కిపుడేమియు తోచుటలేదు. ధనమా వ్యయపడెను! మిత్రులింకను ప్రతిరోజును మధ్యాహ్నము మూడుగంటలకు వచ్చి ప్రభాతచంద్రా! చా, తయారయినదా? లేదా! ఫలాహారము లేమి చేయించినావు? అని పీడించుచుండిరి. కొంతసొమ్మొకరినుండి బదులుగ దీసికొనెను. అదియు కర్చయిపోయెను. ప్రభాతచంద్రుడు దుర్భరదుఃఖాయత్తచిత్తుడై యుండెను! అత డేకాంతప్రదేశమున కేగి, తన దుస్థితిని తలంచుకొని, యశ్రుపూర్ణలోచనుడగుచుండును. తన నిజస్థితిని స్నేహితులకు దెలియజేసి, మెన్నడును తనను బాధింపవలదని వేడుకొనవలయునని యనుకొనును. కాని యతడుదుర్బలశక్తుడయ్యెను!

ఒకనాడిత డేకాంతప్రదేశమున గూర్చుండి విచారమయ భావనా ప్రపంచమున మునిగి యున్నపుడు, శశికాంత యచటికేగి విచారించిన లాభమేమి యున్నది? నాయాభరణముల దీసికొండు. కొన్నిదినముల గడపుడు! అనెను.

శశీ! నేనెంతదురాత్ముడను? బుద్ధిపూర్వకముగ నాధనమంతయు కర్చుజేసి, దరిద్రుడనై, తుదకు తిండికొరకు నీన గలను యాచింపవలసి వచ్చినదా?

మీరేమియు విచారింపకుడు! రండు! సంతోషముగ నుండుడు! ఇదివరకు వలెనే ఆనంద పరవశులై యుండుడు!

3

శశికాంత ఆభరణములలో జాలవరకమ్ముడై పోయినవి! ప్రభాతచంద్రునివద్ద వదిరూపాయలు మాత్రమే యుండెను! హాలులోనొక కుర్చీపై సుఖాసీనుడై ప్రభాతచంద్రుడు, శిశిర్, పత్రిక జదువుకొనుచుండెరు. ఇంతలో ప్రభాత చంద్రుని పూర్వపుస్నేహితుడొక డరుదెంచెను. ఆతడు చినిగిన వస్త్రముల ధరించియుండెను! ఆతని వదనమున విషాదదేవత మూర్తీభవించి యుండెను. ప్రభాతచంద్రుడతని గాంచి అనిల కుమారా! ఎన్నాళ్ళకు కనబడితివి? ఇన్నాళ్ళు నెచట నుంటివి? అని ప్రశ్నింప, నతడు దీనముగ, ప్రభాతచంద్రా! ఏమని చెప్పుదును? నేను చెప్పుటకు గూడ శక్యము కాని హీనదశయందున్నాను. తినుటకు గూడ తిండిలేదు. నలుగురు పిల్లలు, భార్య, నేను, తిండిలేక మలమల మాడిపోవు చున్నాము. ఎచటనైన యుద్యోగము జేసికొందమని యనేక ప్రయత్నము లొనరించితిని కాని సఫలీకృత మనోరథుడను కాజాలనైతిని! పదునైదు రూప్యము లొకనివద్ద బదు-

లు తీసికొంటిని. ఆరూపాయలకొరకతడు నాపై వ్యాజ్యము వేసెను! వారంటు వచ్చినది! నన్ను కరుణించి నామాటల యాథార్థ్యము నరసి నాకు నీవిపుడు పదునైదురూప్యముల నొసంగి నన్నురక్షింపుము! నీపాదములపై బడి ప్రార్థింతును. లేనిచో నేను కారాగృహమున కేగవలసి యుండును. అని దీనముగ వేడెను! చూచుచుండగనే అనిలకుమారుని నయనములు దుఃఖాశ్రుపూరితము లయ్యెను.

ప్రభాతచంద్రుడు లోనికేగి, తనయొద్దనున్న పదిరూపాయల నతనికిచ్చి మిత్రుడా! నీవెట్టి దారిద్ర్యము ననుభవించుచున్నావో అంతకు వేయిరెట్లు దారిద్ర్యము ననుభవించుచున్నాను. నాయొద్దనున్న వీపదిరూపాయలు మాత్రమే! అనెను.

అనిల—ప్రభాతా! మిగిలిన యైదురూప్యములు కొరకీ విపత్సమయమున నెక్కడికి బోవుదును? నీవే-అని గద్గదికస్వరమున, ననుసరికి, ప్రభాతచంద్రుని హృదయము విదారితమైపోయెను. అతడు లోనికేగెను! చాటునుండి యిదియంతయు వీక్షింపుచున్న శశికాంత తుదకు మిగిలిన బంగారు గాజులలో నొకగాజు నిచ్చి ఇది విక్రయించి అయిదు రూపాయల నతనికొసంగి మిగిలినది తీసికొనిరండు. మనము కొన్నాళ్ళు కాలక్షేపము చేయుదుము అనియెను. ప్రభాత చంద్రుడనిలకుమారునితో గూడ బజారున కేగెను.

క్రైపుస్ట్రీటులోని హాల్డెన్ కంపెనీలో నేబదిరూప్యము
ల వేతనముపై నొక లేఖకోద్యోగి కావలయునను ప్రకటనము
ను బెంగాలీ పత్రికలో జూచి ప్రభాతచంద్రుడు, శశీ! ఏ
బదిరూప్యముల జీతమిచ్చు నుద్యోగ మొకటి యున్నది. ఈ
కంపెనీ మేనేజరు నాప్రాణమిత్రుడు! అని ఆమె కీప్రకటన
ము వినిపించి, కోటు కండువా ధరించి, హాల్డెన్ కంపెనీ మే
నేజరు హరీంద్ర కుమార ముఖర్జీని కలిసికొని, తనయుదంత
మును దెల్పి, ఆయుద్యోగమును దనకిమ్మనెను.

హరీంద్ర—నన్ను హేళన చేయుచున్నావా! జమీం
దారుడవు! నీకు యేబైరూపాయల యుద్యోగము గైకొన
వలసిన గతి-అహహహ!

ప్రభాతకుమారుడు—హరీంద్రా! నామాట నమ్మ
ము! అని తననిజస్థితి నంతయు దెలుప, హరీంద్రుడు విచా
రించి, తుదకు ప్రభాతచంద్రా! నీకంటె నాకు ముఖ్యులెవ
రున్నారు? రేపటెల్లుట వచ్చి యుద్యోగమున బ్రవేశింపు
ము అనెను.

ప్రభాతచంద్రు డానంద కందళిత హృదయారవిందు
డై నిజగృహమున కరిగి, శశికాంత కీవార్తదెలుప, నామె
చాల సంతసించెను.

హరీంద్రుడు రమ్మనిన దినము, ప్రభాతచంద్రుడు
సుందరముగ నలంకరించుకొని, బయలుదేరెను. ఇంతలో

పరుగెత్తుకొనుచు అనిలకుమారుడు వచ్చెను! ఆతనిచేతిలో బెంగాలీ పత్రిక యుండెను.

ప్రభాతచంద్రా! హరీంద్రుడు నీకు మిత్రుడు. ఆ యుద్యోగమును నాకిమ్మని సిఫారసు చేసి నన్ను రక్షింపవా?

ప్రభాత—సోదరా! నేనే ఆయుద్యోగము నాశించి వెళ్ళుచుంటిని! నీకెట్లుసాయము చేయగలను.

అనిలకుమారుని వదనము కృంగిపోయెను. ఒక్కవేడినిట్టూర్పు పుచ్చి నాఅదృష్టమును బరీక్షించుకొందుగాక! అనుచు పరుగెత్తుచు వెడలిపోయెను!

ప్రభాతచంద్రుడు హరీంద్రకుమారుని సౌధమును జేరునరికనిలకుమారుడు కళావిహీనమగు మోముతో వీధిలోనికి వచ్చెను.

ప్రభాత—అనిలకుమారా! ఏమైనది?

అనిల—ఏమగును! మొన్నటిదినమున వచ్చియుండినచో నాకీయుద్యోగము లభించియుండును. హరీంద్రుడీ యుద్యోగమును నీకిచ్చితినని చెప్పెను! అయ్యో! భగవంతుడా! నాకేమిగతి? మరణమే శరణ్యము!

ఇట్లని అనిలకుమారుడు బాలునివలె నేడ్చుచు వెడలిపోయెను. ఇది గమనించిన ప్రభాతచంద్రుని కోమలహృదయము కరుణరసపూరిత మయ్యెను! వెంటనే ప్రభాతచంద్రుడు హరీంద్రుని సమీపించి మిత్రమా! నాకీయుద్యోగ

మక్కర లేదు. అనిల కుమారునకిమ్ము; దరిద్రుడగు నతడేద్చు చు పోవుచుండుటచే నాకు జాలికలిగినది అనెను.

వారీంద్రుడు విస్మితుడై, ఏమి నీస్వార్థత్యాగము! సరే! రేపు కంపెనీలో నన్ను గలసికొనుమని ఆతని కెట్లయిన దెలియజేయుము అనియెను!

ప్రభాతచంద్రుడు వెడలిపోయెను.

సాయంసమయము! సూర్యుడ స్తమించుచుండెను! ఆకాశము వింతవింత రంగులను దాల్చి రమణీయముగ గన్ప ట్టుచుండెను. మృదు మందమారుతము వీచుచుండెను. శశి కాంతా ప్రభాతచంద్రులు తమసౌధముపైనుండి ప్రకృతి సౌందర్యమును దిలకించి యానందించుచుండిరి. ఇంతలో చినిగిన వస్త్రములుదాల్చి, తనపుత్రుని చంకనిడుకొని, పోవుచున్న అనిలకుమారుడు, వారికి గోచరించెను! ప్రభాత చంద్రుడతని బిలిచి, ఉద్యోగము సంగతిదెలుప, నతడానంద సంభ్రమాశ్చర్యములతో, ఇదినిజమేనా? ఎట్టియనుపమాన పరోపకార పరాయణత్వము! అని ప్రభాతచంద్రు నతడు కౌగిలించుకొనెను.

మరునాడే ప్రభాతచంద్రునకు ప్రభుత్వమువారినుండి యుత్తరము వచ్చెను. అందిట్లున్నది.

నలుబది వత్సరముల క్రితము మీపినతండ్రి అమెరికా వలసపోయియుండెను. ఆయన నాల్గులక్షల డోలర్లు సంపా

దించి మీపేర మరణశాసనము వ్రాసి చనిపోయినాడు! ఆధనమును మీరు వెంటనే స్వాధీనము జేసికొనవచ్చును. ఎగ్జిక్యూటరు జాక్ఫీల్డు! ప్రభుత్వము తరపు బారిష్టరు!

ప్రభాతచంద్రుడు, శశికాంత పొందిన యానందము అనుపమానము! అంతయు భగవదిచ్ఛ! దీనికి నిష్కల్మష మైన త్యాగమే శరణ్యము!

త్యాగి ఎప్పటికయినను తనయభీష్టమును తీర్చుకొని తీరును.

అదృష్టవంతులు.

(అ. నా.)

పూర్వకాలమున పర్షియాదేశము నొక గొప్పసుల్తా ను పాలించుచుండెను. ఆసుల్తాను మహాదైశ్వర్య వంతుడు. చాలభోగపరుడు! ప్రపంచమున మధురరసములన్నిటిని ఆత డు చవిచూచెను. విచిత్రవస్తు ప్రదర్శనముల ననేకముల గాంచెను. దివ్యమోహన సంగీతము ననేకవిధములై నదియా లకించెను. సర్వసౌఖ్యముల ననుభవించెను. ఆకాలమున పర్షియాదేశ మిప్పటివలె చిన్నరాజ్యము కాదు. యూరపు ఖండములోని యనేక రాజ్యముల కది గర్భనిర్భేదకమై, కప్పముల గొనుచుండెను! ఇట్టి మహారాజ్యమున కధీశుడగు సుల్తా నేది తలచిన జరుగదు?

ఆసుల్తాను దర్శనమున కొకదినమున, విశేషజ్ఞానసంపన్నుడగు సన్యాసి యొకడు వచ్చెను. అంతటి ధనములో మునిగి తేలుచున్నను ఆసుల్తా నాసన్యాసికి దర్శనమిచ్చి, ఏమికావలయును? అని యడిగెను. అంత సన్యాసి, నేను సర్వసంగ పరిత్యాగిని! నాకు వాంఛలన్నియు నుడిగినవి. ప్రపంచ యాత్రార్థ మిటుల బయలుదేరితిని. గొప్పసుల్తానువని నిన్నుకూడ చూడవచ్చితిని. అంతకు తక్క నీయొద్దకు నేను యాచనకై రాలేదు. అని మారు పల్కెను!

ఓహో! అటులనా? నీ వనేకదేశముల తిరిగితివని చెప్పుచుంటివి. చాలమంది మహాపురుషులను చూచితినంటివి. నీవుచూచినవా రందరిలోను గొప్పవారును, అదృష్టవంతులును, ఎవ్వరో చెప్పగలవా? అని యాపరివ్రాజకుని సుల్తాను ప్రశ్నించెను. ఆప్రశ్న కుత్తర మానరపతి మనస్సులో నూహించుకొనియే యుండెను. కాని సన్యాసి నిమీలిత నేత్రుడై యెద్దియో తలచుచుండుట యాతని కాశ్చర్యము కలిగించెను!

ఇంత చిన్నప్రశ్న కింత కాలము కావలెనా? అని యాసన్యాసిని సుల్తాను హెచ్చరించెను.

సన్యాసి కనుల తెరచెను. నెమ్మదిగా నూరును పేరును లేని రెండు సాధారణనామములు నాతడుచ్చరించెను.

వీరా నీకనుల కగపడిన ఘనులు. ఎక్కడివారు వీరు? అని యానరపుంగవుండు కొంచెము దేక్రమముతో ప్రశ్నించెను.

వీరిరువురు నిప్పుడు చనిపోయినారు. నేనెరిగిన సిపాయిలు వీరు. అని యాయతి మారుపల్కెను.

ఇంతటి రాజ్యమున కధిపతినై, అగర్భశ్రీమంతుడనై, ఇన్నిసౌఖ్యముల ననుభవించు చుండిన నే నిచట కూర్చుని యుండగా, నీకనులకు వీరా యగపడినవారు! నాకంటెను వీరు గొప్పవారా? అని యారాజు కోపముతో మరల నడిగెను! అంత నాసన్యాసి సుల్తానా! ఇప్పటివరకును నీవు తలచినటుల నీవదృష్టవంతుడవును, గొప్పవాడవును, కావచ్చును. కాని నీరోజులు పూర్తిగా నిటుల వెళ్ళవలయును! అప్పుడు కాని, నీవుగొప్పవాడవని కాని, అదృష్టవంతుడవని కాని చెప్పజాలవు! ఇన్నిసౌఖ్యములతోడను ఇంత నిశ్చింతతోడను నీవు చనిపోయిన కదా నీగొప్ప! నీచావునకు ముందు నీ కేమి కీడు మూడునో! నీ కేమి బాధల నొందెదవో? అని పల్కుచుండ అప్పటికే కోపముతో వణకుచుండిన ఆ నరపతి తనభటుల బిల్చి ఆసన్యాసిని చెరనుద్రోయ నాన తిచ్చెను!

౨

ఇది జరిగిన కొన్నిసంవత్సరములకు పర్షియాదేశమునకును, గ్రీసుదేశమునకును గొప్పయుద్ధము సంప్రాప్తమ

య్యెను. ఆయుద్ధము మిగుల భయంకరముగా ననేకదినములు జరిగెను. పర్షియా దేశపు సేన, విరవిగనే యుండెను. కాని యుద్ధమున జయాపజయములు నిర్ణయించుట దుర్లభము కదా ?

చివరకు పర్షియా దేశమే మోటమి గాంచెను! ఆరాజు బందీకృతుడాయెను. విజయోత్సాహమున గ్రీకులు పర్షియా దేశపురాజును బ్రతికియుండగనే కాల్చుదమనిరి! గొప్పచితి యొకటి పేరుపబడెను! ఆచితికి మధ్యనొక స్తంభమును పాతి, దానికి గొలుసులతో, పర్షియా సుల్తానును కట్టి, చితికి గ్రీకులు నిప్పంటించిరి.

నిత్యసంతోష దాయినని విర్రవీగిన యాసుల్తాని ప్పుడు, సామాన్యమానవుని యనుభవము కంటెను, నీచతర మగు పాటును పొందుచుండెను! అప్పుడాతనికి సన్యాసి చెప్పిన మాటలు జ్ఞప్తికివచ్చి చితిపైనుండి సన్యాసిని గట్టిగా పిలువ జొచ్చెను! ఏమది? యని గ్రీకులు ప్రశ్నించిరి! అప్పు డా సుల్తాను వెనుకటి కథనంతటిని చెప్పి, ఒక్కసారి యాస న్యాసిని చూపుడు ! ఆయన పాదములపై బడి, యికనిశ్చింత గా ప్రాణముల వీడెదను. అని దీనముగా వేడుకొనెను.

ఆసన్యాసి గ్రీసుదేశీయుడు ! ఆతడనిన గ్రీకుల కపరి మిత గౌరవము కనదు. ఆతనిమాట నచట నందరును శిరసా వహింతురు !

కొంతకాలము వెనుకనే, చెరనుండి విడువబడిన యా యతి, ఆమాటవిని, యచటికి కరుదెంచెను. మహాత్మా! పా పిని! క్షమింపుడు! అనుచు సుల్తాను సన్యాసి పాదములపై వ్రాలెను.

అంత నాతడిట్లనియె ఓరాజా! నేను చెప్పునది నిజము! అదృష్టవంతు లెవరో. గొప్పవారెవరో, చనిపోయిన తర్వాత లోకులు నిశ్చయింపవలెను. కాని ఎవరికివారు చెప్పలేరు! ఎంత గొప్పవాడయినను ముందెట్టి పాటున్నదో? ఎవ్వడును చెప్పజాలడు. అని గ్రీకులకు నాతని విడిచిపుచ్చునటుల నాజ్ఞని చ్చెను. సుల్తాను సిగ్గుతో తలవంచుకొని వెడలిపోయెను. అదృష్టవంతులమని విర్రవీగువారీకథను మననముచేసి, తమ తెలివి తక్కువతనమునుండి, విరమింతురుగాక!

సు గు ణ మ ణి.

(ఇ. సా.)

సుముహూర్తము దగ్గిరపడుటచే హరిహరరావుగారి సంతోషము శుక్లపక్షపు జంద్రునివలె వృద్ధియగుచుండెను. ఆయనకు రాత్రింబవళ్ళ వివక్షత గోచరమగుచుండుట లేదు. ఆయనకా కొలది దినములు యుగముల వలె దోచుచుండెను. ఎప్పుడు పెండ్లికొడుకు నాదును? ఎప్పుడు సుఖపడుదును? అని ముహూర్తమున కెదురు చూచుచుండెను. హరిహరరా

వుగా రెంత సంతస పడుచుండిరో, సుగుణమణి యంత దుఃఖిం చుచుండెను. తరచుగ నామె యేకాంతముగ గూర్చుండి విల పించుచుండెను. మిన్ను విరిగి మేనుపయి బడునంతటి భయ మామె కోమలహృదయకుహరమున జొచ్చి, కలంచుచుం డెను. నిముసమేనియు శాంతిలేనంతటిభార మామె నిర్మలమ గు, నిష్కల్మషమగు, హృదయమును, నిత్యమును నణచిపె ట్టుచుండెను. సుందరములగు నామె ముంగురులు చెదరి, యామె ఫాలభాగమును గప్పుచుండె! ఆమె క్రమముగ నన్న పానీయాదులను విసర్జించుచుండెను. అందుచే వాడిపోయిన కమలముభంగి, నామె సుందర సుశోభిత వదనారవిందము, వాడిపోవుచుండెను. అత్యున్నతమై, యింద్రధనువును సైతము వెక్కిరించు కనుబొమలుగల యామెలలాటసౌందర్యము, కృష్ణపక్షపు జంద్రునివలె, ననుదినమును క్షీణించుచుండెను. ఆమె చిక్కి శల్యమై వికృతముగ మారుచున్నందున సుగుణ మణి యగునా! కాదా? యనునంతటి సందేహము జూపరు లహృదయముల కెడమిచ్చినది. ఆముదుసలి కర్ధాంగినై కడు నిడుమల బొందుటకంటె, ఘోరాటవిలోని ఘాతుక మృగము లకు, నాహారార్థము తన శరీరమును సమర్పించుకొనుట యు త్తమమని నామె తలపోయుచుండెను. గర్భదరిద్రుడగు యువ కుడు భర్తయై లభించి పసుపు కుంకుమ భాగ్యము నాకు చిర కాలముండిన నంతియే చాలును. ఆతడు నన్ను పోషింపజాల

కున్న రాట్నముచేబూని నూలువడికి నన్ను నే పోషించుకొను టయేగాక నాయనను గూడ బోషించుకొందును. అంతియే కాని నాకీ ముసలిమొగుడు వేయిజన్మములకైనను వలదు, వలదని, సుగుణమణి యెన్నియోసారులు మనము దృఢపరచు కొను చుండెను. ఇట్టి విచారముతో నామె కన్నులశ్రుపూ రితములై, వర్షాకాలపు జలధారలవలె ప్రవహించుచున్న దన వేడి కన్నీటితో, సదా తన వక్షస్థలము నభిషేకము గావించు కొనుచుండెను. అందుచే నామె ముఖసరోజము పగటిపూట చంద్రునివలె వెలవెల బోవుచుండెను. జననీజనకు లామెను నిర్బంధించు చున్నందన పొంగి పొరలివచ్చు దుఃఖప్రవాహ ము నెట్టులెటులో, దిగమ్రింగుచు, నామె వారికి నివురు గప్పి ననిప్పువలె గన్పట్టుచుండెను.

ముహూర్త మిక మూడుదినములు మాత్రమే యున్న ది. బంధువు లెల్లరు విచ్చేయుచుండిరి. వివాహసన్నాహము లన్నియును జరుపబడినవి. హరిహరరావుగారి యాశాలత దినదిన ప్రవర్ధమానమై గట్టిగ నాయన మనమున నాటుకొ నెను. కాని సుగుణమణికిమాత్ర మావివాహసన్నాహము లను జూడ కడురోతగనుండెను. సుగుణమణి యారాత్రి భోజ నము చేయుట కిచ్చగింపకుండెను. సుందరమ్మగారి చీవాట్ల ధిక మగుటవల్ల కొద్దియో గొప్పయో దినుటమాత్రము తప్పి నదిగాదు. అత్యల్పముగా భుజించి తన శయ్యజేరి నిట్టులా

లోచింప దొడంగెను. అయ్యో ! యెంతచెప్పినను నావిన్నప ము లాలింపక తమపనులను సానుకూలము చేసికొనుటయే గాక, నన్ను మాటి మాటికిని బాధించుచున్నారు. మాతల్లి యు ధనాశాపీడితురాలై తప్పక నాముదుసలికే నన్నిచ్చి పెండ్లిజేయ సంసిద్ధురాలై ముహూర్తమునకు నిరీక్షించుచున్న ది. ముహూర్తమిక మూడు దినములు మాత్రమే యున్నది. ఇక నబలనగు నేనేమి చేయగల్గుదును? ఆహా! యీకష్టము గట్టెక్కుట కేదేని యవకాశము లేదా? ధనమునకు గక్కు రితిపడి యిచ్చుటకు సంసిద్ధులైనను, మూడవ పెండ్లికైనను సిద్ధపడి కాటికి కాళ్ళు సాచుకొనియున్న యీహరిహరరావు గారైనను నించుక యోచించవలదా ? చింతపండడలవలె దిగవైచుకొందునని గంపెడాసతో నాయనకు నన్నిచ్చి పెం డ్లిజేయ సాహసించిరి. అయ్యయ్యో ! యిట్టిపెండ్లి నన్ను నర కకూపమున బడవేయుటకు గాదా! తెలిసియుండియు నాము సలిని బెండ్లాడుటకంటె, కన్నులు మూసికొని గంగ కర్పణ మైనచో, గంగ యెంతయును సంతసింపగలదు. ఇంకను నా యట్టి యభాగ్యురాం(డెందరుందురో? ఇదివరకెందరు బాల వైధవ్యమును బొంది, నిత్యమును దుఃఖించుచు, జీవకోటిని సృష్టించి గాపాడుచున్న నోయపార కరుణాకరా! ఓయాపన్న ప్రసన్నా! నాభర్తవంటి భర్తను మాత్రము నాసోదరీమణు లెవరికిని ప్రసాదింపబోకుము! నీకు కరుణలేదా! ఓసర్వేశ్వరా !

నీవే యిట్లుపేక్షించి కన్నకూతు నేడ్పించుచున్న మరి నాకష్టమును గట్టెక్కించు వా రెవరు? నన్ను సృష్టించినందుల కేమి ఫలము? నన్ను దుఃఖసముద్రమున ముంచి నాజీవితమును దుఃఖభాజనము చేయుటకా? అయ్యో! ప్రత్యక్షదైవములగు నాతలిదండ్రులే యిట్టి కార్యమునకు సాహసించుచుండ, భగవంతుని ప్రార్థించిన నేమి? ఇక నాకు కర్తవ్యమేమి! మరణమే కర్తవ్యముని చింతించి యెడతెగక ప్రవహించుచున్న కన్నీటి ధారలను దుడిచికొని మనస్సున కేదియో స్ఫురింప, శయ్యనుండి హఠాత్తుగ లేచి తమయింటి కెదురుగనుండు చెరువునకు పరుగెత్తినది. ఇక నేమున్నది? పెద్దల నతివినయముతో బూజించుచున్న సుగుణమణి ఆటపాటలందైనను జేడియల మనసుల నొప్పించి యెరుగని సుగుణమణి, తోడిబాలికలకు హిందీపరిచారముచేసి వారిమన్ననలను బడసిన సుగుణమణి, రాట్నమును స్వప్నమునందైనను మరచియెరుగని సుగుణమణి, సర్వగుణములకును పుట్టినిల్లయి యలరారిన సుగుణమణి, వేయేల? సుగుణమణియని తననామమును సార్థకము జేసుకొనియున్న మనబాల సుగుణమణి, అయ్యయో! యింతకన్న నేమయిన దారుణముండునా? ఆమె తలిదండ్రిలను దుఃఖసముద్రిమున ముంచివైచి, యిహలోక సౌఖ్యములన్నిటిని పరిత్యజించి, భరతదేశమున కొక పాఠమునేర్పి, యారాత్రియే యాగంగాభవానియందు లీనమై స్వర్గసోపానముల నలంక

రించినది! ధనాంధులగు తలిదండ్రులారా! పాపభీతి లేక, పశుప్రాయులై, చిరుతపశుచులను ముసలితొత్తులకిచ్చి, సాహసించి పాపమును మూట కట్టుకొనుచున్న మీజన్మ, మనుష్యజన్మేనా? ఇట్టిదారుణములను చూచియైన బుద్ధి తెచ్చుకొందురుగాక.

మారత్నం—నేను

(వారు)

పట్టణవాసములలో, ప్రక్కయింటివారెవరో, తెలిసికొనుట కవసరముండదు? ఒకయింట్లోనే నాలుగైదు కుటుంబము లిరుక్కొని యుండుటయు, గడియకొకరు చొప్పున మారిపోవుటయు జరుగుట యాచారమగుటచేతనే, సాధారణముగా ఎవరిగొడవ వారికేగాని యన్యులకు దెలియుట కవకాశము లేదు? రాజమండ్రిలో గల యిరుకు సందులలో నొక చోటనున్న మేడలో నేను నివసించుచున్నాను. క్రింద వంట పైన పడకగా, కాలక్షేపము చేయుచున్నాము. ఆమేడలోనే యిక నాల్గు కుటుంబములున్నవి. స్త్రీలలో నేమాత్రమైన బరిచయమున్న దేమో కాని పురుషులలో నన్యోన్య ముఖావలోకనము కూడ లేదు. నేను బియ్యే చెన్నపురిలో చదువుకొని యుత్తీర్ణుడనై, నౌఖరీ దొరకక, బ్రాహ్మణుడ నౌటచేతను, దగినభూవసతులు ధనస్తోమతు లేనివాడ నౌటచేతను,

ఏదోయిట్లు యీడ్చి, యెక్కడనైనా మేష్టరీయే సంపాదించుకొని, తృప్తిపడవలసినదేయని స్థిరపఱచుకొని, నేటికి సుమారు 8 మాసముల నుండి, ట్రెయినింగు కాలేజీలో, ఆ తదంగము సాగించుచున్నాను? నేనంతగా మాటకారి కాకపోవుటచే నాకు స్నేహితు లెవ్వరూ కాలేదు. సుమారన్ని వేళల ఒంటరిగా నుండుటయే తటస్థించుచున్నది? ఇప్పుడు నాతో నాకు వండిపెట్టవచ్చిన మాఅమ్మయు, చిన్నచెల్లెలునూ, చిట్టి తప్ప మరెవ్వరూ మాయింట లేరు. మాచిట్టియే నాకు చాలవరకు తీరిక సమయములందు కాలక్షేప మొనర్చువ్యక్తి? మాచిట్టి నైదవయేడే యగుటచేతను, మాతండ్రి నాల్గువత్సరములై కాలము చేయుటచేతను, నాకడనేచేరిక యెక్కువైనది? చిట్టి మిక్కిలి మాటకారి. అదిమాత్రము మాయిల్లంతయు చక్కబెట్టి యందరితోడ స్నేహము సంపాదించినది. చిట్టియే నాతో రెండుమూడుసారులు నాతో ఈమేడలో నాగదిప్రక్క గదిలో నొకయువతి యొంటరిగా నుండి యున్నదనియు, గోషాస్కూలులో చదువుకొను చున్నదనియు తెలిపెను? మాచిట్టియే తన ముద్దుమాటలలో ఆమె అమృతాంజనం బొమ్మలాగ నున్నదని యొకసారి వర్ణించి నన్ను నవ్వించినది? ఒకనాటి సాయంకాలము నేను మేడమీద చల్లగాలికి పడకకుర్చీపై చదికిలబడి, మాచిట్టితెచ్చుచున్న కారపటుకులు దానినిర్బంధమువలన కొంచెము కొంచెము ఫలాహార

ము చేయుచున్నాను? మాయమ్మ స్త్రీసమాజమునకు వెళ్ళి నదని మాచిట్టియే చెప్పినది. తాను వెళ్లకపోవుటకు ప్రక్కింటివారితో సినీమా కేగెదనని కూడ చెప్పినది? నేనును యథోచితముగ దానితో నాడుకొనుచున్నాను? ఇంతలో ప్రక్కగది యిదివఱకు మూయబడియున్న తలుపతాత్తుగా దెరువబడి యొకయువతి నాయెదుట ప్రత్యక్షమైనది? మాచిట్టి కిలకిలమనుచు పరుగు పరుగున నామె కడకేగి నాతో, ఇదిగో రత్నాంబ! ఈవిడే నన్ను సినీమాకు తీసుకెళుతుంది? అని చెప్పినది. ఆమె 16 సంవత్సరముల నవనవోన్మేషణాలతో గూడిన సౌందర్యరాసియని చెప్పకతప్పదు. తిలకమొక్కటి లేకపోబట్టి బహుశః వితంతువేమోయని సంశయింపవలె నేమో కాని రూపరేఖ విలాసములం దేపుణ్యస్త్రీకి నామె తీసిపోదు. నేనీహఠాదాగమనమున కాశ్చర్యపడి, ఆమెకేసి తెల్లబోయి చూచుచున్నాను. ఆమె నాకేసి యొక్కసారి మాత్రమేచూచి మహాదర్థవంతమైన యొకచిరునవ్వునవ్వి, మాచిట్టితో చిట్టీ! పరుగునబోయి వెంకమాంబ సినీమాకు సిద్ధపడినదేమో చూచిరాయన్నది. మాచిట్టి తురుగిన పరు పెట్టినది. నేను స్థాణువు వలె నామెకేసి చూచుచున్నాను?

రత్నాంబ—నాయీ సందర్శనము మీకాశ్చర్యము గొలుపవచ్చును.

నేను—ఆశ్చర్య మేమియు లేదు? ఇంతవరకు మీసద్గుణ్యము గురించి మాచిట్టి వర్ణించి చెప్పుచునే యున్నది.

రత్నాంబ—నాసద్గుణ్యాముున కేమికాని నేనొక దిక్కు-మాలిన యనాథను. మాయూరు కోలంక. మాదియు మీ శాఖయే. ఒకవావికి మీఅమ్మగారు మాకు మేనత్త యగు ను అన్నది.

నేను—(చిరునవ్వుతో) అట్లాగా ! ఇంక నేమి? మీరు దిక్కు-మాలినవారెట్లగుదురు? బంధుత్వమేయున్న మాకు టుంబము గూర్చి మీరు సంపూర్ణాభిమానముంచవచ్చును. మీరిపుడేమి చేయుచున్నారు?

రత్నాంబ—నేనిక్కడ ట్రియినింగగుచున్నాను.

నేను—బాగున్నది. స్త్రీలుకూడ స్వయం పోషణార్థమై యీమాత్రము పూనుకొని ప్రయత్నించినచో మనమధ్య తరగతి కుటుంబములు మరికొన్నినాళ్లు నిలువగలవని నాయభిప్రాయము?

రత్న—మీరుకూడ సినీమాకువత్తురా !

నేను—(సంశయించుచు) రాను ?

రత్న—(చిరునవ్వుతో) పోనీ మమ్ము గొంపోయి చూపింపరాదా ?

నేను—నాయవసరముకూడ నున్నదా ?

రత్న—పురుషుల యవసరము స్త్రీ కెప్పుడు తప్పదేమో ?

నేను—(చిఱునవ్వుతో) ఔను గాబోలును కాని—(అర్థోక్తియందే)

రత్న—మీరింకా జగత్తును గన్నెత్తి చూడలేదు. అవివాహితులు. కాని మొత్తమువిూద స్త్రీజాతి స్వతంత్రించి బ్రతుకజాలదని నీచిన్ని యనుభవముకూడ జెప్పుచున్నది.

నేను—(సంశయముతో) కావచ్చును. దీనికింత వాదమేల? పురుషుడైనను కేవలము స్వతంత్రుడుకాడు. స్త్రీ సహాయము లేనిదే పురుషుడు పూర్ణజీవికానేరడు?

ఇట్లు కొంతతడవు ప్రసంగించుకొని, తుదకు సినీమాకు, మాచిట్టి, రత్నం, నేను వెళ్ళినాము! ఆమె నిర్భయముగా నాకడనే కూర్చున్నది. మాచిట్టి మాయిరువురమధ్య నున్నది! మాఅమ్మాయి నేమియు అనలేదు! అసలు మాఅమ్మ గదిలో అబ్బాయిలాగ ముడుచుకొని కూర్చుంటావేమిరా? యని నన్నుకూకలు వేయుచుండుటచే నిందులకు సంతసించినది!

రత్నంతో స్నేహమెక్కుడయినది! చిట్టికూడదగ్గర నేయుండి మాకన్యోన్యము బెంచుచున్నది! ఎట్లోయనుకొనకుడు! రత్నము చిత్రచిత్రములైన పిండివంటలు, ఫలహారములు, పాటలు, చిట్టి మధ్యవర్తిత్వమున, విందొనర్చుచున్నది! స్నేహము, చనువు, ప్రేమ, అనురాగము, మోహము, అనుబంధము, తన్మయత్వము, మొదలగు క్రమక్రమాగతావస్థల నెట్లు ప్రాకినదో నేను వర్ణింపజాలను గాని యొకనాడు సినీమాలో నాప్రక్కనే కూర్చున్నయొక యుగళములోని యువతి, మారత్నమును మీఆయనకిప్పు డెక్కడుద్యోగమని

యడిగినది! మారత్నం చిరునవ్వుతో నునుసిగ్గులతో నాకేసి చూచుచునే, యామెతో, మొన్ననే ట్రయినింగుపరీక్ష లయి పోయినవి! బహుశః ఏలూరులో కావచ్చునని తోచుచున్నది! అని చెప్పినది. నాయొడలు జల్లుమన్నది. ఈమారత్నం వితంతువని నేనెరుంగకపోలేదు. అనాధరత్నమనియు నెరుంగుదును! నిష్కళంకప్రతిభయు, సకలసద్గుణ సంపూర్ణయునని, పూర్తిగా గ్రహించితిని! కాని ముసలిది, మాతల్లిమాట యేమిటి! మాబంధుగులో! స్నేహితులో అనినాకొక్కసారిగా పిడుగుబడ్డట్లయినది! సినీమా బొమ్మలనుచూపు సమయములో చీకటియయి యున్నది. ఇంతలో మారత్నం కనిపెట్టి దగ్గరజేరియర్ధాశ్లేషమొనర్చి విధిధర్మము, మనలనిట్లుకలిపినది. సిగ్గుపడుచున్నావా? అనిచెవులో నూదినది! నాకు తెలివివచ్చి యామెచేయి గట్టిగ ప్రేమాతిరేకమున అదిమిపట్టి, అభ్యంతరములు పటాపంచలు కాగలవు! ప్రేమాతిరేక తరంగఘాటికి శంకాపర్వతము లిసుకరేణువులయి కొట్టుకొని పోవుచున్నవి. అని తొందరగా నుచ్చరించినాను. మా చిట్టి యీగొడవ మెరుంగదు. సినీమాలోగల బొమ్మ దంపతు లొండొరుల ముద్దాడుకొనుట చూచి, మాచిట్టి, అన్నా! రత్తమ్మొదిన నీబుగ్గలు కొరుకుతుందా? అంది. మేమిరువురము నవ్వుకొన్నాము!

మాఅమ్మయు స్త్రీసమాజములలో నొసంగు ఉపన్యాసములు, మాచేష్టలు, చిట్టి వార్తావహుని గుట్టుమట్టుపూర్తి

గా విన్నదయి మరునాడే మాయుభయుల నొకచో జేర్చి, అ యుంముహూర్తసు ముహూర్తోఅస్తు అని మహానందముతో, మమ్ములను దీవించినది. రత్నం నేను ఒండొరుల జూచుకొని, ఆశ్చర్యపడినాము. మాఅమ్మయును, అడ్డుగాక, గొప్పయా ధార మగుటకు మాయానంద మింతింతకాదు! యథాన్యాయ ముగా వివాహము వీరేశలింగముగారి తోటలో జరిగినది. చిట్టిపల్లకీమెక్కుతానని యేడ్చినది ! కాని యొక్కరోజున మాత్రము పంతులుగారి మోటారులో, నేను రత్నం చిట్టి యూరేగినాము. ఇట్టి దాంపత్యమునకు సుఖముండితీరునుగాని శారదాచట్టము వచ్చినతరువాత, దానిని, క్రమాగతముగ అనుసరించిన, యిట్టి స్వతంత్రి వితంతూహ్వాములు మనహిం దువుల కనవసరము!

ముసలిమగడు.

(ఇ. సా.)

నేను మూడవఫారము చదివితిని. నాకు యుక్తవయ స్సు వచ్చుటచే చదువు మానిపించిరి. ఇకనాకు ఒకయేడు పై ఒకయేడు వయిబడుచున్నది. నాకువయస్సు మీరిపోవు చున్నదని మాఅమ్మనాకు త్వరితముగ పెండ్లిజేయ వలెనని వే గిరపడుచున్నది. మానాన్నగారు నావరాన్వేషణము కొరకే తంటాలుపడుచున్నారు, కాని యేమిలాభము? ఆయునతంటా

లు వ్యర్థములగుచున్నవి! పిల్లవాడునచ్చిన ఆస్తి నచ్చదు. ఆస్తి నచ్చిన వేమూడవ పెండ్లి పెండ్లికొడుకో ప్రత్యక్షం! మా అమ్మపోరు అంతకంత కధికమై పోవుచున్నది. ముసలివాడయితే మాత్రము మునిగిపోయిందేమిటి? అంతఆస్తియున్నపుడు! అనేది. తుదకు యేలాగైతేనేమి నన్నొక ముసలివానికే కట్టిపెట్ట నిశ్చయించిరి. పడుచుపిల్లవాండ్ర సంగతి అసలు తలంపునకైనను తేవడములేదు. మాతలిదండ్రులకు విశ్వనాథం పంతులుగారి సంబంధము నచ్చినది. పంతులుగారి ఆస్తిచాలా గొప్పది యగుటచేతనే మావాండ్రకు కన్నులు కుట్టినవి. ఆయాస్తి నేవిధముగా నయిన కాజేసికొనవలెనని మావాండ్రి సంకల్పము. ఆయనఆస్తి మాటటుంచండి. ముఖ్యముగ మీతో మనవిచేసుకొనే దేమంటే, పంతులుగారు డెబ్బదియేండ్లు నిండిన బాలకుమారుడు. వెంట్రుకలు నెరసిపోయినవి. పండ్లూడినవి. కండ్లుకానరావు. ఇట్టిభర్తను పెండ్లాడి నేనేమి సుఖింపగలను? నేనందుల కంగీకరించలేదు. ఆ సంబంధము నాకెంతమాత్రము వద్దు వద్దని నాయుద్దేశమునుమాత్రమును దాచకుండ మాతలిదండ్రులతో చెప్పుకొన్నాను. పరిపరి విధముల ప్రార్థించితి. కాని నాగీటుఎటులున్నదో ఎవ్వరికేమి యెరుక? నాప్రార్థనలు విఫలములయి పరిణమించినవి. నేను మొదటనుండియు నారాయణరావును, ప్రేమించుచున్న దానను. అతని నెందుకు ప్రేమించుచుంటి

సంటె, యువకుడు, చక్కనిచుక్క, పందొమ్మిది వత్సర ములు పయిబడవు. యింటరు మీడియట్ ప్యాసయినాడు. ఆతనికి యింతకంటె కావలసిన దేమి? అయితే ఆయనకున్న ది ఒక్కటేలోపము. ఆలోప మేమంటారా! ధనము, ఎంత కాలము నుండియో ధనము ధనమని కొండంత యాశపెట్టు కొని ఉవ్విళ్ళూరుచున్న మాతలిదండ్రులకు యువకుడగు మ దనారాయణరావు సంబంధ మెట్లునచ్చును. నచ్చినదికాదు. మాయిరుగున నున్న రావు, నాసుగుణములను జూచియే మొ ట్టమొదట నుండియు నన్ను ప్రేమించుచున్నాడు. ఆతనివి ద్యాగుణసంపన్నతను జూచియే, నేనును నామనోవాక్కా యకర్మములచేత నాతనిని వరించితి. మాప్రేమ నానాటికిని పెరిగి వేళ్ళుపారి పెనువృక్షమై, మాహృదయ ఫలకములను బ్రతిబింబించుచున్నది. మాప్రేమఅనంతము. మేమెప్పుడు మాటాడుకొన్నను ప్రేమైకవిషయములనుగూర్చియే! మావి వాహమునుగూర్చియె. ఇట్లుచాలదినములు గడచిపోవుచున్నవి. ఒక రోజున రావు మాయింటికి వచ్చినాడు నన్ను పలుకరిం చవలెనని! అప్పుడు మాయింటిలో యెవరున్నూ లేరు. వచ్చి, చిట్టీ! మరి నీయభిమత మేమి? మీవాళ్ళ యభి ప్రాయం అల్లావుందిగదా! నా బ్రతుకు కేమిచెప్పావు? అన్నాడు. నాశరీరము జలదరించినది. నాకు కన్నుల నుండి అశ్రులు గిరుప్రన తిరిగినవి. పంతులుగారి సంబంధమును

ఖాయపరచుకొనినారు, అని చెప్పలేక చెప్పలేక చెప్పినాను. నాదుస్థితిని విని, రావు కన్నుల నీరు గుక్కుకున్నాడు. అయితే నేను భీష్మ పితామహుని వ్రతమును పాలించవలెనా? అన్నాడు. అప్పుడు నావదనము విషాదముతో నాట్యమాడినది. అతడు నావైపు తనప్రణయ వీక్షణ పరంపరలను గురుపించుచు, యీజన్మమున కాకపోయిన ఉత్తరజన్మమందయినను నీవు నాకు పత్నివి! నేను నీకు పతినిసుమా! అన్నాడు! విషాదముతో నిండియున్న నావదనమండల మొకింత ప్రపుల్లితమయినది. రావు తన ప్రేమవల్లికా లతలను చూపులందే ప్రసరించుచు యింటి కరిగినాడు. నేనును నాకనులతోనే సెలవు గయికొంటిని! పంతులుగారి సంబంధము ఖాయపడినదని చెప్పినాను గదా! ముహూర్తము దగ్గిరపడినది! సరే! పెండ్లయిపోయినది. వివాహము జరిగి రెండువారములు పయిబడలేదు! మా అత్తవారింటివద్దనుండి జాబువచ్చినది! అందేమిగలదో యని నామనంబు తటపటాయించినది! నేనేమి యనుకొంటినో యది అక్షరాలా జరిగితీరినది! నాయనుమానమే స్థిరమైనది ! ఇట్లు జరిగితీరునని నాపెండ్లికిముందే ఊహించితిని. తెలియదా మరి, వరునకు డెబ్బదివత్సరములు దాటినప్పుడు! మిగలముగ్గినపండు! రేపోమాపో రాలిపడకపోవునా? ఇక నేమున్నది! పురిటిలోనే సంధిగొట్టినట్లు, పెండ్లయిన రెండవవారములోనే, నాసౌభాగ్యము జారిపోయినది! ఇంతకును

నేజేసిన కర్మమేమి! ఏల యితరులవలె భాగ్యవంతుల యిండ్ల జనింపనయితిని! బీదయింటనే జనింపనయితినిబో! ఏల యీ తుచ్ఛధనమున కాసించి ముదుసలి కంటగట్టవలయు! అక్కటక్కటా! నా యీబాలవైధవ్యమునకు కారణము ధనమే కదా! అయ్యయో! చంచలలక్ష్మికొరకాసించి చిరకాలము సుఖముతో వర్థిల్లు నాజీవితమును దుఃఖభాజనము చేసితిరి కదా! ఎంత సుఖసముద్రమున నోలలాడవలయునో అంత దుఃఖసముద్రమున ముంచబడి అతఃపాతాళమున కణగ ద్రొక్క బడితినిగదా! ఇట్టి విచారముతో ఎట్టెటులో ఆరు మాసములు గడపితిని! ఇంతలో పుష్పవతినయితిని! ఇక నా విచారమున కంతము లేదు! విచారముతోనే దినములు, దినములముపై, నెలలు కూడ గడిపితిని! దినములు గడచిన కొలదిని నాచిత్తము వికలత్వము నొందుచున్నది! నాభావములు మారుచున్నవి. నాహృదయాంతరాళము వేర్వేరు మార్గములను బట్టుచున్నది! నాకు నిద్దురపట్టదు. నాయాలోచనాతరంగములు వాయువేగమున మించి పనిచేయుచున్నవి. కాలము గడచినకొలది నా దురూహాలు ద్విగుణీకృతములగుచున్నవి. ఒక్కొకపరి ఆత్మత్యాగము చేసికొనవలెనని,మరొకపరి యిహలోకమునందియే సౌఖ్యము నొందవలెనని, ఇట్టి వ్యాకులముచే పీడింపబడుచున్న నాకు దినమొక యుగము వలె దుర్భరముగా దోచుచున్నది. నాసద్గుణసుశీలతను గాపా

దుకొనుట నిండుజవ్వనమున నున్న నాతరముకాదు. నాజీవితపునాకను నడపుట ఎట్లో నాకు బోధపడదు. మరణమే యుత్తమమని తోచినది. ఛీ! ప్రయోజనకరమగు దేహమును వృథాగా మట్టి పాలు చేసికొనుటఅపారపారవారపాపహేతుభూతమని వినియుంటిని. ఇంతలో నాహృదయాకాశమున చక్కని యాలోచనా పరంపరలు మెరపుతీగవలె ప్రకాశింపజొచ్చినవి. నాసంతోషమును పట్టజాలకపోయాను. సంఘము వెలివేసినా సరే అనుకొన్నాను. రావు, విధవనగు నన్ను స్వీకరించునా యనుకొన్నాను. రావు గ్రామములో లేడు. మద్రాసు చదువునిమిత్తము వెళ్ళినాడు. అతనికి జాబు వ్రాయుమని నాహృదయము ప్రబోధించినది. నాకు జరిగిన విపత్తును గురించియు, ముందు నా కర్తవ్యమును గూర్చియు జాబు వ్రాసినాను. నాదుర్దినములు మారినవి కాబోలు. నాయాశ ఫలించును కాబోలు. ప్రేమ వెల్లువలను గురిపించుచూ నేను వ్రాసిన లేఖనందుకొని, రావు, వెంటనే బయలుదేరి వచ్చినాడు. నాదుస్థితిని జూచి కంటతడిపెట్టాడు. వెనుకటిదంతయు మరచిపొమన్నాడు. నీఅపారకృపవల్లను నాకిక బ్రహ్మచర్యవ్రత మవసరము లేదన్నాడు. నాజీవితము, నాసర్వస్వమును, నీయధీనమందున్నది అన్నాడు. అప్పుడు నామోమున చిరునవ్వు తాండవమాడినది. నేనును అతడన్నట్లే యుంటిని. ఆలస్యం అమృతం విషమని నాటి అర్థనిశిని, ఏరికిని తెలియకుండ

ప్రయాణమయితిమి. మద్రాసు చేరితిమి అచట యథావిధిని పరిణయు మూడినాము. రావు కుద్యోగమయినది. ఆనందవార్ధి నోలలాడుచుంటిమి. ఇది నాకథ. అన్నట్లు చెప్పుటమరచితిని. మాకిరువురు పుత్రులుకూడాను. నలుబదియేండ్లు దాటినవారు పెండ్లాడుట శాస్త్రవిరుద్ధమను శాసనముకూడ మన దేశమున కొకటి అవసరముకాదా? ఇట్టి శాసనము, దేశమునకు స్వాతంత్ర్యసిద్ధి చేకూరిన పిదప వచ్చితీరవలయును. అట్టి శాసనమే ముసలిపెండ్లికొడుకులమదము నణచగలదు !!

ఏమెండ కాగొడుగు.

(తి. స.)

వెంకన్ననాయుడు స్కూలుఫయినలు వరకూ చదివేడు. రెండేళ్లు సప్లిమెంటరీ కోర్సుకూడా అయ్యింది! కాని ప్యాసుమాత్రము కాలేదు. అయితేనేమి? తినడానికి తగినంత ఉంది! ఇంక చదువెందుకని మానేశాడు. ఇక వ్యాపక మేముంది? ఇంటిదగ్గర కూర్చుని చేసేదేముంది? క్లబ్బు ఒకటి వాళ్ళ ఊళ్ళో పెట్టించాడు. రోజూ పేపరు చూస్తూవుండడం, ఏదో అక్కడ సగము తెలిసీ తెలియని జ్ఞానంతో ఏమీ తెలియని పల్లెటూరివాళ్ళవద్ద, తన యిష్టమువచ్చిన కోతలు కోయడము! తెల్లవారిమాయలను గురించి, బ్రాహ్మలమీద ర్చోదీని గురించి, ఎక్కడపడితే అక్కడ, ఉపన్యాసమే!

అబ్బే! ఏముందయ్యా! అంతా యీ బ్రాహ్మాలు చేసినదే! లేకపోతే మనమంతా యిల్లాగ పాడయిపోవడ మెందుకౌ స్తుంది. అన్ని ఉద్యోగాలు బ్రాహ్మాలకే ఉన్నాయి చూశారా? మొదటినుంచీ మనవాళ్ళ చదువుకోకుండా చేసి, అన్నీ వాళ్ళే చదివి, తెలివితేటలు సంపాదించి, ఉద్యోగస్తులయి, మనని ఉంగరాలవేళ్ళతో మొట్టుతున్నారు. నిజంగా వీళ్ళు చెప్పే శాస్త్రాలన్నీ, అబద్ధాలు. మనని పాడుచేయడానికి కల్పించారు. మనము వ్యవసాయం చేసి తెచ్చిపెడితే వాళ్ళు కూర్చుని తింటారు. నిజంగా యీ బ్రాహ్మాల నణగద్రొక్కితే తప్ప, మనము అభివృద్ధిలోనికి రాలేము. అందుకని మన బ్రాహ్మాణే తరతరము లేవదీశారు ఇంక బ్రాహ్మణులపని సున్నయే! గవర్నమెంటువారుకూడా బ్రాహ్మణుల కుద్యోగా లివ్వడం మానేసి మనవాళ్ళకే యిస్తున్నారు! ఈరీతిగా అక్కడి రయితులతోటి, కాపులతోటి, ప్రసంగిస్తూ ఉండేవాడు! వాళ్ళంతా నోరుతెరచుకొని, అయ్యా, అని వింటూండేవారు!!

తానంతా యూరపియన్ ఫాషన్లు అవలంబించాడు! షూటు, బూటు, హాటు, అంతా యూరపియనుడ్రెస్సు! ఇంటిలో 5, 6 ఎలక్ట్రిక్కులయిట్లు, పెట్రోలులయిట్లు ఇటువంటి ఫాషనబుల్ సామానులన్నీ ఉన్నాయి! ఒక మోటారు సైకిలు కొన్నాడు! నాయుడుగారు దానిమీద వస్తున్నారంటే, అరమైలువరకు, టపటపశబ్దం వినిపిస్తూనే వుంటుంది!

అందరుపిల్లలూ యింట్లో యేంచేస్తున్నారే, నయికిలు చూ డడానికి, గబగబ యివతలికి పరుగెత్తుకొని వస్తారు!

ఇంట్లో రంగురంగుల కాఫీసెట్లు రెండున్నాయి! పొద్దున్నే రోజూ కాఫీ తప్పదు! అవూళ్ళో కొందరు ఘరానా మనుష్యులు (అంటే కొందరు ధనవంతులగు కాపులు) నాయుడుగారింటికి కాఫీకి వస్తూంటారు. ఆయన చెప్పే కబుర్లన్నీ వింటూంటారు! అంతేకాక నాయుడుగారికి తుపాకీ లయిసన్సు కూడా వుంది! ఆతుపాకీ పుచ్చుకొని సాయంకాలం వేటకి వెళ్ళుతుంటారు!

సాధారణంగా అవూరు ఎవరయినా ఆఫీసర్లు వచ్చారంటే నాయుడుగారింట్లో బస కనుక అందరు ఆఫీసర్లూ ఆయనకు పలుకుతారు! ఇన్నికారణాల చేత వెంకన్ననాయుడుగారి కావూళ్ళోనేగాక చుట్టుపక్కల ఊళ్ళలోకూడా చాలాపలుకుబడి వుంది.

౨

కొన్నాళ్ళకి వెంకన్ననాయుడుగారిని తాలూకాబోర్డు మెంబరుగా నామినేటుచేసారు. దీనితో వెంకన్ననాయుడుగారికి బ్రాహ్మణేతర నాయకులందరితోనూ పరిచయమయింది! తనకెక్కడ ఏరీతిగా బంధువున్నా, వాడికక్షరాలు వస్తే చాలు, ఎలిమెంటరీస్కూలుమేస్టరుపని యిప్పించేశారు! ఈమాటు మోటారుకారుకూడా తెప్పించారు! ఇకనేముంది! ఎక్కడచూచినా నాయుడుగారే!

తరువాత నాయుడుగారు డిస్ట్రిక్టుబోర్డు మెంబరయ్యారు! ఈసమయములో, సాధ్యమయినంతవరకు, అనగా, టాంగ్రెలింగువల్ల నయితేనేమి, కంట్రాక్టువల్ల నయితేనేమి, తదితర సంపాదనాపద్ధతులవల్ల నయితేనేమి, ధనార్జనచేసి భూమి, పుట్ర, అభివృద్ధిచేశారు! ఆయన కెక్కడలేని పేరుప్రతిష్ఠలు వచ్చేశాయి.

ఇంతలో జర్మనీయుద్ధం ముగిసింది! నాణ్కో ఆపరేషను బయలుదేరింది! వెంకన్ననాయుడుగారికికూడా కొంతవరకు భయము కలిగింది!

అయితేనేమి? మనకు కావలసిన ఆయుధం ఉండనే ఉంది! అదేమిటి? బ్రాహ్మణులను పట్టుకుతిట్టడం.

కొందరు అసహాయవాదప్రముఖు లాగ్రామంకూడా వచ్చేరు. మీటింగులు చేశారు. విదేశీగుడ్డలు తగులబెట్టారు. ఖద్దరుప్రచారము చేశారు. రాట్నాలుకొన్ని బుర్రుబుర్రుమంటున్నాయి! ప్రభుత్వమువారివల్ల తగినంత లాభం పొందదలచిన పక్షంలో వారుకనుక వెంకన్ననాయుడుగారు మరునాడొక మీటింగు పెట్టించారు! ఆమీటింగులో తమవాగ్ధోరణి అంతా కనుపించేలాగు చేశారు! బ్రాహ్మణదూషణ ప్రారంభించారు. ప్రభుత్వము మనకుచేసిన మేళ్లన్నీ చెప్పారు. బ్రాహ్మణులు కడుపుబ్బుకొలదీ, ఈతంత్రము చేస్తున్నారనీ, వాళ్ళందరికీ జైలే సిద్ధమనిన్నీ, విదేశీబట్టలంత మృదువుగాను, సన్నంగాను, చవుకగాను, నయిసుగాను,

వెధవముతక స్వదేశీబట్టలుండవనీ, చేతిమీద వోడికి దేశానికంతటికీ బట్టలు సప్లయిచేయలేమనిన్నీ, రాట్నంవడకుటవల్ల జీవనం గడవదనీ, ఈకబుర్లు నమ్మవద్దనిన్నీ, దీనికంతకీ కారణం బ్రాహ్మడని, తేల్చి, చాలాపనిచేశారు! నాన్కోఆపరేటర్ని తిట్టడానికి జంకలేదు. అప్పుడు వచ్చిన ఎలక్షనులో కొద్దిమందిమాత్రం వోట్లుయిచ్చుటలో పాల్గొనుటచేత నాయుడుగారు డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటుగారున్నూ, ఎం. ఎల్. సి. గారున్నూ అయ్యారు. రావుసాహేబు బిరుదముకూడా పొందేరు. కాని వారికి మంత్రిపదవి లభించనందుకు చాలవిచారము కలిగింది, కాని ఒక్కసంగతి! వారు ఎమ్. యల్. సి. గా ఉన్నంతకాలమూ ఇంగ్లీషు తిన్నగా రాకపోయినా, తెలుగులో మాట్లాడ్డం నామోషిగనుక ఏదోతప్పులతడక యింగ్లీషులోనే మాటాడుతుండేవారు! మళ్ళీ ఎలక్షనులో రాకపోతుందా అనుకున్నారు. ఎమ్. యల్. సి. గా వుండి చాలాపలుకుబడి సంపాదించారు.

3

స్వరాజ్యపార్టీ బయలుదేరింది! ఏలక్షనులు వచ్చాయి. మళ్ళీ వెంకన్ననాయుడుగారు నిలబడ్డారు. ఎంతడిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటు అయినా, అవతల అభ్యర్థికూడా పలుకుబడికలిగిన వాడే కనుక చాలాకష్టంమీద (కాఫీ టీలు మొదలైన విప్పించి, కల్లుపోయించి, వీలైనచోట వాగ్దానములు చేయించి, భయపెట్టి, డబ్బువిదజల్లి) ఎల్లాగైతే నేమి

నిలబడ్డారు! యమ్. యల్. సి. అయ్యారు. కాని ఈ మారుకూడా మంత్రిత్వము రాలేదు. చాలావిచారము కోపము వచ్చింది. తిరిగివచ్చిన డిస్ట్రిక్టుబోర్డు యెలక్షనులో డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటుపనికూడా పోయింది. మరొక పెద్దమనుష్యుని నామినేటు చేసిరని ఆయనకు తెలిసింది.

దానితో వెంకన్ననాయుడుగారికి బ్రాహ్మణేతర పక్షముమీద చాలాకోపం వచ్చింది. అప్పుడు ఆపక్షములో నుంచి విడిపోయారు.

౪

మళ్లీ యెలక్షనులు వచ్చాయి. ఈసారి వెంకన్ననాయుడుగారు స్వరాజిస్టు! ఆయన మాట్లన్నీ బహుశా పెట్టిలో వున్నాయేమో? ప్రస్తుత మాయన ఖద్దరు వేషధారి. ఇదివరకు జస్టిసుపార్టీవారితో కలసి అసహాయోద్యమమును హాస్యముచేసిన వెంకన్ననాయుడుగారు, ఇప్పుడు ఉపన్యాసవేదికపై నిలబడి, జస్టిసుపార్టీవారి దుండగాలన్నీ ఏకరువు పెట్టుతున్నారు! స్వరాజ్యపార్టీలోని వ్యక్తుల నాకాశముమీదికెక్కించి వేయుచున్నారు! జస్టిసుపార్టీవారు తమ బంధువులకందరికి యేలాగున వుద్యోగాలు వేయించుకొన్నారో, యేలాగున వుప్పుపన్ను తగ్గించకూడదన్నారో, ఏలాగున తాముచేయిస్తామన్న గొప్ప గొప్ప వాగ్దానాలన్నీ గుంటపెట్టిగంటవాయించారో, అన్నీకూడా కరపత్రాలు వేయించి, పం

చిపెట్టడం, మోటారుకారు వేసుకొని ఊళ్లవెంబడి తిరగడం ఇన్నీ చేస్తున్నారు.

ఇంతజస్టిసుపార్టీని ఇన్నిముక్కలుగా కోసిన మహానీయులున్నూ యేమిచేస్తున్నారండీ? పలుకుబడి వున్నచోటల్లా వాగ్దానాలు చేస్తున్నారు. తెలియనిచోటల్లా కోతలు కోస్తున్నారు. చేతనైన చోటల్లా భయపెడుతూ యున్నారు. ప్రభుత్వాన్ని మంత్రివర్గాన్ని పడగొట్టి, ప్రజాక్షేమం కొరకే పాటుపడడమే తమపరమావధియని చెపుతున్నారు. వారిమోటారుకారున ఒకవైపున, పెద్దఅక్షరాలలో, పానుగల్లు రాజాగారు ఓడిపోయారట! అని వ్రాశారు. రెండోవైపున, కాంగ్రెసు అభ్యర్థులకే తమ వోట్లనొసగుడు! అని వ్రాశారు.

ఎన్నికలైపోయాయి! స్వరాజ్యపక్షానికి సంపూర్ణ విజయం లభించింది. వెంకన్ననాయుడుగారు మహోత్సవముతో ఊరేగారు. ఆయన కూడా ఇప్పుడు యమ్. ఎల్, సి. అయ్యారు.

అయితే జస్టిసుమంత్రిలు ఊ. అంటే, ఊ. అని వేయినోళ్ళతో ఖండించి, ఆ అనే ప్రముఖులంతా, ఇప్పుడు ఇండిపెండెంటు మంత్రివర్గమువా రేమన్నా, తలలూపుతున్నారేమండీ. మొన్న మంత్రిల జీతములగురించి వచ్చినతీర్మానములో తటస్థులుగానున్న స్వరాజ్యపార్టీవారిలో మంత్రి

వర్గమును, పడగొట్టుదమని, చెప్పినవారిలో మన వెంకన్న నాయుడు గారొకరు. మహాత్ముల ఊహాలు యీరీతిగనే మారుతూవుంటాయి.